నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 18 సెప్టెంబర్ 2024 | 15 పేజీలు

## అన్ని వర్గాలకు స్వేచ్ఛా సామాజిక న్యాయం
# సమాన అవకాశాలు దక్కాలనేదే ఈ ప్రభుత్వ లక్ష్యం



- ఐటీ, పరిశ్రమలు,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వంలో ప్రజా పాలన, పారదర్శక పాలన సమాజంలోని అన్నీ వర్గాలకు స్వేచ్ఛా సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలననేదే ఈ ప్రభుత్వం లక్ష్యం అని ఐటీ, పరిశ్రమలు,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సంధర్బంగా కరీంనగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు.రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. 2లో



### గంగమ్మ ఒడిచేరిన
# గణనాథులు

- సిరిసిల్లలో ప్రశాంతంగా వినాయక నిమజ్జనం
- డీజే చప్పుళ్లతో కోలాహలంగా సాగిన గణనాథుడి నిమజ్జనోత్సవాలు
- పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టిన పోలీస్ శాఖ
- మానేరు తీరాన నిమజ్జన ఏర్పాట్లు చేసిన మున్సిపల్ అధికారులు

సూర్య రాజన్న సిరిసిల్ల 2లో













# అన్నీ వర్గాలకు స్వేచ్ఛా సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలననేదే ఈ ప్రభుత్వ లక్ష్యం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి ప్రజలకు ప్రజా పాలనా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ సెప్టెంబర్ 17, 1948 సంవత్సరంలో తెలంగాణ నిజాం చెర నుండి విముక్తి పొంది, అఖండ భారత్‌లో విలీనమైంది ఈ రోజే. ఇంతటి ప్రాముఖ్యత గల సెప్టెంబరు 17వ తేదీని 'తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవం'గా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కాబట్టి ఈ రోజును రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలన వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటున్నాం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అనేది ఒక భౌగోళిక స్వరూప మాత్రమే కాదు. ఇది ఒక అస్తిత్వ పోరాటానికి ప్రతీక. అనాదిగా అణగదొక్కబడిన తెలంగాణ ప్రాంతంలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం దశాబ్దాలుగా పోరాటాలు నిరంతరం కొనసాగాయి. నాటి ప్రఖ్యాతి గాంచిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నుండి నేటి మిలియన్ మార్చ్ వరకు ఉవ్వెత్తున చేసిన అనేక పోరాటాలు ప్రసిద్ధి గాంచాయి అని అన్నారు. 2000 సంవత్సరం నుండి మలి దశ తెలంగాణ పోరాటం కొత్త పుంతలు తొక్కి, మరింత సమర్ధవంతంగా ప్రజల మదిలోకి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం వేగంగా వెళ్ళింది. ఆచార్య కొత్తపెల్లి జయశంకర్, జమలాపురం కేశవరావు లాంటి మేధావులు తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై నిరంతరం తెలంగాణ ప్రజలను చైతన్యం చేస్తూ తెలంగాణ భావజాలం ప్రజలలో సజీవంగా ఉండేలా చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన ఉద్యమాలు, శ్రీకాంతాచారి, యాదయ్య లాంటి విద్యార్థులు, కానిస్టేబుల్ కిష్టయ్య లాంటి తెలంగాణ వాదుల ఆత్మబలిదానాలు, సకల జనుల సమ్మె, మిలియన్ మార్చ్, ఊరూరా తెలంగాణ ఉద్యమకారుల నిరాహార దీక్షలు వంటి ఎన్నో చారిత్రాత్మక ఘట్టాలకు తెలంగాణ వేదికైంది. దీంతో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు జూన్ 2, 2014 వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ప్రకటించడం జరిగింది. తద్వారా భారత భౌగోళిక చిత్రపటంలో 29 వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించింది. ఈ నేపథ్యంలో ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దార్శనిక పాలనలో విద్యుత్తు, నీటిపారుదల, వ్యవసాయ, పరిశ్రమలు, ఉద్యోగ ఉపాధికల్పన, అభివృద్ధి సంక్షేమంతో పాటు ఐటి నుండి అగ్రికల్చర్ వరకు అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధిని సాధిస్తూ అనతికాలంలోనే సంక్షేమ కార్యక్రమాలు అమలులో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నామని చెప్పడానికి చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ వేడుకల్లో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి, అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్ పెయి, మేయర్ సునీల్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు, తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడిచేరిన గణనాధులు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల పట్టణంలో వినాయక నిమజ్జన ఉత్సవాలు ఘనంగా జరిగాయి. 11 రోజులపాటు విశేష పూజలు అందుకున్న గణనాదులను భక్తులు భక్తిశ్రద్ధలమధ్య గంగమ్మ ఒడిని చేర్చారు. చిన్న,పెద్ద ఆనందోత్సాహాల మధ్య గణపతి బొప్పా మోరియా అంటూ కోలాహలంగా వినాయక నిమజ్జనం ఊరేగింపులలో పాల్గొన్నారు. మేళ తాళాలు, డీజే చప్పుళ్ల మధ్య ఆటపాటలతో, డ్యాన్సులతో ప్రజలు ఆనందంగా వినాయక నిమజ్జన ఊరేగింపులలో పాల్గొన్నారు. సర్వాంగ సుందరంగా అలంకరించిన వాహనాలపై కొలువుదీరిన గణనాథులను ఊరేగించి మానేరు నదిలో నిమజ్జనం చేశారు. వినాయక నిమజ్జనం సందర్భంగా సిరిసిల్ల పట్టణంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జా ఆదేశాల మేరకు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఎస్పీ అఖిల్ మహాజన్ నేతృత్వంలో పోలీస్ శాఖ గట్టి బందోబస్తు చర్యలు చేపట్టింది. పట్టణంలోని మానేరు బ్రిడ్జి సమీపంతోపాటు, ప్రేమ్ నగర్ మానేరు తీరాన వినాయక నిమజ్జనానికి కమిషనర్ ఫసత్ అలీ బేగ్ నేతృత్వంలో మునిసిపల్ అధికారులు ఏర్పాటు చేశారు. నిమజ్జనం సజావుగా సాగేందుకు మొదటిసారిగా జిల్లాలోనే అతిపెద్ద క్రేన్ ను ఏర్పాటు చేశారు. నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి అన్ని శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎలాంటి అవాంతరాలు లేకుండా నిమజ్జనం కొనసాగేలా సమన్వయపరిచారు. జిల్లా



కేంద్రమైన సిరిసిల్ల పట్టణంలో సుమారు 400 విగ్రహాలను ఏర్పాటు చేసిన భక్తులు 11 రోజులపాటు విశేష పూజల నిర్వహించారు. మంగళవారం మధ్యాహ్నం నుంచే ప్రారంభమైన వినాయక నిమజ్జన శోభాయాత్రలు అర్థరాత్రి దాటే వరకు కూడా కొనసాగుతూనే ఉన్నాయి. పెద్ద పెద్ద వినాయక విగ్రహాల



నిమజ్జనం బుధవారం సాయంత్రం వరకు కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. నిమజ్జనాలకు తరలి వెళ్తున్న గణనాధులకు స్వాగతం పలికేందుకు గాంధీ విగ్రహం వద్ద హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేశారు. వేదికపై ప్రముఖుల ఉపన్యాసాలతో పాటు, చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. వినాయక నిమజ్జన ఊరేగింపులను చూసేందుకు పెద్ద సంఖ్యలో మహిళలు, పిల్లలు, యువతీ,యువకులు చిన్నా పెద్ద తేడా లేకుండా తరలివచ్చారు. భక్తిశ్రద్ధలమధ్య ఆనందోత్సాహాలతో వినాయక నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు ఆన్ఇండియా కరాటే చాంపియన్షిప్ లో పతకాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరాటే క్రీడ ద్వారా ఆత్మరక్షణ పొందవచ్చని మరియు ప్రపంచంలో ప్రత్యేకమైన స్థానం ఉన్నదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు . కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్కు చెందిన విద్యార్థులకు ఆల్ ఇండియా చాంపియన్షిప్లో బంగారు, రజత పతకాలు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలలో కరాటే క్రీడకు చాలా విశిష్టత ఉన్నదని, ఈ క్రీడలో చాలా విభాగాలు ఉన్నాయని మరియు ప్రతి విభాగానికి ప్రత్యేకత ఉన్నదని చెప్పారు. చాలా దేశాలలో కరేటేకు ప్రాముఖ్యత ఇవ్వడమే కాకుండా దానిని జాతీయ క్రీడగా భావిస్తారని చెప్పారు. పాఠశాలలోని విద్యార్థులకు కూడా కరాటే పట్ల పట్టు సాధింపచేయడానికై నిపుణులైన కరాటే శిక్షకులచే శిక్షణ ఇప్పిస్తున్నమని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కరాటే క్రీడలో ఎన్నో మార్పులు వస్తున్నాయని ఆ మార్పులనింటిని కూడా విద్యార్థులకు తెలియజేస్తూ అందులో పాల్గొనేలా ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డా బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించినటువంటి ఆన్ఇండియా కరాటే చాంపియన్షిప్లో పాఠశాలకు చెందినటువంటి యన్. సిద్విక్, కరాటేలోని కుమిటెలో మొదటి స్థానంతో పాటు బంగారు పతకం, తోట సాన్వి,



కరాటేలోని కటా విభాగంలో ద్వితియ స్థానంతో పాటు రజత పతకం, కె. సాయి తన్వి, వ్యక్తిగత కటా విభాగంలో ద్వితీయ స్థానంతో పాటు రజత పతకం, ఆర్.శివరణ్య సెగహ, వ్యక్తిగత విభాగంలో ద్వితీయ బహుమతి, రజత పతకం, పి. శత్రుమ్న, కరాటేలోని కటా విభాగంలో ద్వితీయ స్థానంతో పాటు రజత పతకం గెలుచుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. విజేతలందరికి పుష్పగుచ్చాలను అందజేసి భవిష్యత్లో మరిన్ని విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లికి పాలాభిషేకం

**సూర్య కోనరావుపేట**



సెక్రటేరియట్ లో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ కొనరావు పేట మండల కేంద్రంతో బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లికి పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సరైంది కాదని,ఆయన విగ్రహ ఏర్పాటు చేయడం తెలంగాణ తల్లిని అవమానించడమేనని అన్నారు. ఇది యావత్ తెలంగాణ ప్రజానీకానికి అవమానకరం అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి,పాక్స్ చైర్మన్ బండ నరసయ్య, వైస్ చైర్మన్లు మహేష్ యాదవ్, భూమిరెడ్డి, మాజీ సర్పంచులు గోపు పర్శరాములు, వంశీకృష్ణ రావు, ఎంపీటీసీలు, టిఆర్ఎస్వి నాయకులు రమణారెడ్డి, జీవన్ గౌడ్ దొంతరవేణి శ్రీనివాస్ గౌడ్,మందాల శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన జెండా ఎగురవేసిన డీపీవో

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య జెండా ఆవిష్కరించారు. మండల ప్రత్యేక అధికారి కావడంతో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జెండా ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ బి. శైలజా రాణి, సూపరిండెంట్ దేవరకొండ ఉమేష్, జూనియర్ అసిస్టెంట్ లు ఎండి.షరీఫ్, కవిత ,టిఎ లింగాల సుప్రియ, మల్క అఖిల, తదితరులు పాల్గొన్నారు

## కరాటే పోటిలో ఎస్.వి. జెసి జూనియర్ కళాశాల విద్యార్థి ప్రతిభ

**సూర్య కరీంనగర్ టౌన్**




సెప్టెంబర్ 15వ తేధిన అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్ టోర్న మెంట్లో బాగంగా కరీంనగర్ శ్రీ వెంకటేశ్వర బాలుర జూనియర్ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థి శిలవేరు పవన్ కుమార్ అండర్ 17 విభాగంలో పాల్గొని ఇండివిజువల్ కటాలో తగిన ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం మరియు కుమిటి విభాగంలో ప్రథమస్థానాలు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరిక్రిష్ట, వంగల సంతోష్ రెడ్డిలు పవన్‌కుమార్ని అభిన%శీ%దించారు. చదువుతో పాటు ఆత్మరక్షణకు ఇలాంటి, కరాటే కుమిటీలు దోహదపడుతాయని, విద్యార్థికి శిక్షణ ఇచ్చిన కరాటే ఉపాద్యాయున్ని తగిన ప్రోత్సాహం అందించిన విద్యార్థి తల్లి దండ్రులను కలశాల యాజమాన్యం అభినందించారు.

## శాతవాహన యూనివర్సిటి లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**సూర్య కరీంనగర్ టౌన్**



76వ తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని యూనివర్సిటీ ఈస్ట్ గేట్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యాసమితి సభ్యులు జెల్లపెల్లి అంజన్న జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనిజాం నిరంకుశత్వానికి చరమగీతం పాడి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం సాధించి పెట్టిన అమరవీరుల స్ఫూర్తిని స్మరిస్తూ తెలంగాణ విమోచన దినోత్సవ నిర్వహించడం జరిగింది. ఈ నిజాం నిరంకుశత్వానికి చరమగీతం పాడి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్రాలను సాధించిపెట్టిన అమరవీరులను అనునిత్యం స్ఫూర్తిని స్మరించుకోవాలి అన్నారు. ప్రస్తుతం ఉన్న యువత విద్యార్థులు మన చరిత్ర తెల్సుకోవాలి అన్నారు. అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ ప్రజలందరినీ నియంత పోకడలతో ఇబ్బందులకు గురి చేస్తూ ప్రాథమిక హక్కులను కాలరాసే కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు ఇది ప్రజల ప్రభుత్వం అని ప్రగల్భాలు పలుకుతూ మరో వైపు నిజాంను పోలిన పాలన కొనసాగిస్తుంది. అలాగే విద్యార్థులను మానసికంగా ఇబ్బంది పెట్టడమే కాకుండా యూనివర్సిటీల ప్రగతిని అదో పాతాళానికి తొక్కువేసే ప్రయత్నం చేస్తుంది. నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవడం విఫలం అయిందనీ ఆరోపించారు ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి విద్యార్థులకు ,తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటి నాయకులు వీరబాబు, సాగర్, దినేష్, నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గణనాథుడి నిమజ్జన వేడుకలు

**సూర్య, చిగురుమామిడి**

చిగురుమామిడి మండలంలోని గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన గణనాథుని విగ్రహాల వద్ద తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సోమవారం నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకున్నారు. మండలంలోని గునుకులపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అరకాలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన లంబోదరుడికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ దాత లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె లాస్య రఘునాథ్ రెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఏర్పాటు చేసిన వేలంపాటలో పాల్గొని లడ్డు, కలుషం కైవసం చేసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ తొమ్మిది రోజులు పాటు విశేష పూజలు అందుకున్న గణేష్ లడ్డూ నిమజ్జనానికి వేలం వేయడం ఆనవాయితీగా వస్తుందని ఆ లడ్డును వేలంలో దక్కించుకుంటే అదృష్టం కలిసి వస్తుందని ఆయురారోగ్యాలతో ఉంటారని భక్తుల నమ్మకం.



అలాంటి లడ్డూను వేలంలో దక్కించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం కొనసాగిన గణేష్ నిమజ్జన శోభాయాత్రలో గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మహిళలు ఆడిన కోలాటాలు, సాంప్రదాయ దుస్తుల్లో యువత చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. గణేష్ విగ్రహాల నిమజ్జనాల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసిన సంగోజిపేట చెరువులో గణేష్ నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర యూత్ క్లబ్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలు ముగిసేలా చూశారు

# నిజాం పరిపాలనకు చరమ గీతం పాడింది కమ్యూనిస్టు పార్టీ

**- సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి**

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

హైదరాబాద్ సంస్థానంలో నిజాం పరిపాలనకు చరమగీతం పాడింది కమ్యూనిస్టు పార్టీయేనని, చరిత్రను వక్రీకరించాలని చూస్తే సీపీఐ చూస్తూ ఊరుకోదని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పేర్కొన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మంగళవారం నాడు కరీంనగర్ నగరంలోని సాయుధ పోరాట యోధుడు, సీపీఐ కరీంనగర్ జిల్లా మొట్టమొదటి కార్యదర్శి అనభేరి ప్రభాకర్ రావు విగ్రహానికి మర్రి వెంకటస్వామి పూలమాలవేసి నివాళులర్పించారు.హైదరాబాద్ సంస్థానానికి (తెలంగాణ రాష్ట్రానికి) స్వాతంత్ర్యం సిద్ధించిన సెప్టెంబర్ 17 ను పురస్కరించుకొని కరీంనగర్ సీపీఐ జిల్లా కార్యాలయం వద్ద జాతీయ పతాకం తో పాటు సీపీఐ పతాకాన్ని వెంకటస్వామి ఎగురవేశారు.ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం సిద్ధిస్తే హైదరాబాద్ సంస్థానానికి (తెలంగాణ ప్రాంతానికి) స్వాతంత్ర్యం రాలేదని




నిజాం నవాబ్ ఈ ప్రాంతాన్ని పరిపాలిస్తుండేవాడని, వెట్టి చాకిరి,బానిసత్వం, దున్నేవానికి భూమి కావాలని,భూమి కోసం, భుక్తి కోసం,దాస్య శృంఖలాల విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ,ఆంధ్ర మహాసభ నాయకులు బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి, మక్దూమ్ మొహియుద్దీన్ లు 1947 సెప్టెంబర్ 11న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారని, ఆ పిలుపునందుకొని, వేలాది గ్రామాలు,పట్టణాలు వాడవాడలో పెద్ద ఎత్తున ప్రజలు చైతన్యమై నిజాం నవాబు,రజాకార్, దేశ్ ముఖ్,పటేల్ పట్వారిలకు వ్యతిరేకంగా పోరాడి తరిమికొట్టారని, సాయుధ పోరాటం ఉధృతంగా జరిగిన సందర్భంలో 4,500 వందల మంది ఆ మహత్తర పోరాటంలో అసువులు బాసారని, 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని, వీరోచితంగా సాగిన ఆ పోరాట ఫలితంగానే 1948 సెప్టెంబర్ 17న నిజాం నవాబు హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేశాడని వెంకటస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,కరీ ంనగర్,సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి,జాగీరు సత్యనారాయణ,జిల్లా కౌన్సిల్ సభ్యులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,బోయిని తిరుపతి, పైడిపెల్లి రాజు, కిన్నెర మల్లవ్వ,కంది రవీందర్ రెడ్డి,పంజాల శ్రీనివాస్, మచ్చ రమేష్, నలువాల సదానందం, న్యాలపట్ల రాజు,సాయ వేని రాజమల్లు,నాయకులు చెంచల మురళీ,ఒర్సు కొమురయ్య, రాజు,దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు తాళ్ళపెల్లి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## సహకార భవనంలో పతాకవిష్కరణ

**సూర్య, కరీంనగర్ టౌన్**



ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా సహకార భవనం యందు కరీంనగర్ జిల్లా జాయింట్ రిజిస్టర్ సహకార శాఖ అధికారి ఎస్ రామాంజనచర్య సమక్షంలో జండా ఆవిష్కరణ చేయడం జరిగినది .జిల్లా జాయింట్ రిజిస్టర్ అధికారి మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల వల్ల మనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినదని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రజల కొరకు కొత్తపథకాలను అమలుపరుస్తున్న సందర్భముగా ప్రతి ఉద్యోగి ప్రజల్లోకి వెళ్లి ప్రజలకు చైతన్యవంతం చేయాలని తెలంగాణ రాష్ట్రం ఇచ్చే పథకాలను ప్రజలలో తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో గెజిటెడ్ కార్యదర్శ కే.జమున రాణి, మంజుల, యం. లక్ష్మణచారి, శైలజ, కె.అశోక్ కుమార్, సువర్ణ, సహకార శాఖ నాన్-గెజిటెడ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ జలాలో ద్దీన్ అక్బర్, కే.అనిల్ కుమార్, యన్ .రాజమౌళి, కార్యదర్శి, ప్రీత్ పాల్ సింగ్, కార్యవర్గ సభ్యులు మహమ్మద్ అలీ0, సయ్యద్ సాజిద్ పాష, రవి కుమార్, వనజ, రఫఖానస్రిన్ సుల్తానా, సుధారాణి, సైదాబేగం, రూపేష్, ఆమెనకౌసర్, సుధాకర్, వజ్రమ్మ, కనకమ్మ, నరసయ్య తదితరులు ఉద్యోగులు పతాక ఆవిష్కరలో పాల్గొన్నారు.

## సుడా కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా సుడా కార్యాలయంలో సోమవారం సూడా చైర్మన్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించబడిన జరిగింది. ఈ కార్యక్రమంలో ఇతర ఉన్నత అధికారులు ,డిప్యూటీ కలెక్టర్, ఉన్నత అధికారులు పాల్గొన్నారు.




## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**సూర్య, వీణవంక**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు మంగళవారం వీణవంక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ తిరుపతి, తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్ సయ్యద్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీధర్ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర, దేశ పురోగతిలో విద్యార్థుల యొక్క పాత్ర క్రియాశీలకమైనదని, కావున ప్రతి ఒక్కరు బాధ్యతా యుతంగా పనిచేసి రాష్ట్ర, దేశం పురోగతిలో పాలు పంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ హుజురాబాద్ కోసం అందరూ శ్రమించాలి

**సూర్య, హుజురాబాద్**

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం ద్వారా స్వచ్ఛ హుజురాబాద్ తయారు కావడానికి అందరూ సమిష్టి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. మంగళవారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయ స్వచ్ఛత సహిత కార్యక్రమంలో భాగంగా చైర్ పర్సన్ తో సహా పాలకవర్గం అధికారులు స్వచ్ఛ హుజురాబాద్ కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కుమారస్వామి, నిర్మల శ్రీనివాస్, మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ యం. కిషన్ రావు, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## రుక్మాపూర్ లో ఘనంగా విశ్వ ఖర్మ యజ్ఞ మహోత్సవం

**సూర్య, చొప్పదండి**



మండలంలోని రుక్మాపూర్ గ్రామం లో విశ్వ ఖర్మ యజ్ఞ మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు.విశ్వ ఖర్మ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లోజు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ విశ్వ ఖర్మ యజ్ఞ మహోత్సవం నిర్వహించగా విశ్వ బ్రాహ్మణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచ్ లు చిలుక లింగయ్య, కర్రె శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లోజు రాజు, కోటగిరి శ్రీనివాస్,రమేష్, శీను, భూమాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి బ్రహ్మోత్సవ జయంతి వేడుకలు నిర్వహించారు. శ్రీ గణపతి పూజ, శ్రీ గాయత్రి దేవి సమేత శ్రీ మద్వి విరాట్ విశ్వకర్మ భగవాన్, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి పూజ, కలశ స్థాపన, హోమము, నైవేద్య సమర్పణ పూర్ణహుతి, మంత్రపుష్పం, మంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ అనంతరం హోమగుండం వద్ద దంపతులు హోమం నిర్వహించి అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొజ్జ వేణు, కట్టుకోజుల వెంకట బ్రహ్మం, రావుల విష్ణు, మునిగంటి వెంకటేశ్వర్లు, రావుల కిరణ్, కటుకోజుల సాయి తేజ, ఎర్రోజు హరీష్, ఏలేశ్వరం రాజు, కందుకూరి భీష్మాచారి, పూసాల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పేరియర్ జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

పెరియార్ ఇవి రామస్వామి 146వ జయంతి వేడుకలు మంగళవారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో, మున్సిపల్ కార్యాలయ సమీపంలో వేర్వేరుగా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పెరియార్ ఫ్లెక్సీ కి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తమిళనాడులో జన్మించిన పెరియార్ మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా సమాజంలో అసమానతలకు కారణమైన వాటిపై పోరాటం చేశాడని అన్నారు. పెరియార్ సంఘంలో మార్పుల కోసం కృషిచేసిన సంస్కర్త అని అన్నారు. జంతు బలులను వ్యతిరేకించాడని, కమ్యూనిజాన్ని బలపరిచాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్ తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, సాదుల రవీందర్ బాబు, వేల్పుల రత్నం, పాక సతీష్, ప్రభాకర్, కొలిపాక సారయ్య, ఈశ్వర్ రెడ్డి, ఎల్. సారయ్య, మానవ వికాస వేదిక రాష్ట్ర నాయకులు రొంటాల బుచ్చయ్య, సంధ్యల వెంకటేష్, భోగం రమేష్, వెంకటేష్, స్వామి, రాజు, రఫి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



భారతదేశంలో హైదరాబాద్ సంస్థానాన్ని సెప్టెంబర్ 17న విలీనం చేసిన సందర్భంగా మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు కార్యాలయాల్లో ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని జాతీయ పతాకాలను ఎగురవేశారు. హుజురాబాద్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు జాతీయ పతాకంను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ గందె రాధిక, గ్రంథాలయంలో లైబ్రేరియన్ కనక రత్నం, ఎమ్మార్సీలో, ఆర్ అండ్ బి కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయంలో, రెవిన్యూ కార్యాలయంలో, వివిధ ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు, అధికారులు జాతీయ పతాకంను ఆవిష్కరించి వందనం చేశారు.

## నిరాశ్రయులకు అండగా వొడితల కుటుంబం

**సూర్య జమ్మికుంట**




మాజీ రాజ్యసభ సభ్యులు వొడితల రాజేశ్వరరావు సతీమణి వొడితల శారదా దేవి వర్ధంతి సందర్భంగా జమ్మికుంట సాయి మానసిక దివ్యాంగుల పాఠశాలలో విద్యార్థుల ందరికీ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. భోజనంతో పాటుగా పండ్లు, స్వీట్స్, అప్పడం, మజ్జిగ, తదితర అన్ని పదార్థాలు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఆటోనగర్ యూనియన్ ప్రెసిడెంట్ పరంకుశం కృష్ణ స్వామి దంపతులు, డాక్టర్ బుచ్చిబాబు , సంతోష్, ప్రముఖ వ్యాపారవేత్త శ్రీముక్క బాబాన్న తో పాటు పాఠశాల వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు ఆశ్రమ సిబ్బం ది పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. బుచ్చి రాములు మాట్లా డుతూ ఆశ్రమ అభివృద్ధికి చేయూతనిస్తున్న వొడితల కిషన్ రావు, వొడితల శ్రీనివాస రావు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన

**- ఎలాంటి అవకతవకలు లేకుండా రేషన్ కార్డులను జారి చేస్తాం - త్వరలో రేషన్ కార్డుపై సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తాం**
**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి**

తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన కొనసాగుతుందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నిజాం పాలనకు వ్యతిరేకంగా ఉద్యమం చేసి ఎంతో మంది తమ ప్రాణాలను కోల్పోవడం జరిగిందని గుర్తు చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, సర్ధార్ వల్లభాయ్ పటేల్‌ల కృషి ఫలితంగా



నిజాం పాలన నుండి రాష్ట్రానికి విముక్తి లభించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సెప్టెంబర్ 17ను ప్రజా పాలన దినోత్సవంగా అధికారికంగా జరుపుకుంటున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా రేషన్ కార్డులను జారి చేస్తామని, త్వరలోనే రేషన్ కార్డులపైన సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, నాయకులు సీపతి సత్యనారాయణ, చిలుమల లక్ష్మణ్, సింహరాజు ప్రసాద్, రాజేష్, రఫీయుద్దీన్, గణేష్, కార్యక ర్తలు, పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**సూర్య-కోరుట్ల**

ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన అంటే ప్రజలకు మెరుగైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆదిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**

కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం తిరుమల గంగాధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి గల్ఫ్‌లో ప్రమాదవశాత్తు లేదా ఆకస్మిక మృతి చెందిన ప్రతి కుటుంబానికి గల్ఫ్ భరోసాగా 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వనున్నట్లు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందని తిరుమల గంగాధర్ తెలిపారు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు తిరుమల గంగాధర్ తో పాటు మండల అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరమాండ్ల సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, నాయకులు బలిజ రాజారెడ్డి, మ్యకల నర్సయ్య, తోడేటి శంకర్, తెడ్డు విజయ్, గడ్డం మల్లేష్, భుమేష్, కిషోర్, అశోక్, గంగాధర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణపయ్య వద్ద మహిళకు పూనకం

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణంలోని వాణి నగర్ ధర్మశాల వద్ద త్రిషుల్ యూత్ వారి 40అడుగుల మహా గణపతి మంటపం వద్ద సోమవారం నాగు పాము మంటపంలోనికి వచ్చి పూజలు అందుకుంటున్న గణపతి విగ్రహం మేడలో చుట్టుకొని వెళ్ళిపోయినది. కాగా మంగళవారం ఉదయం అదే గణపతి విగ్రహం వద్ద ఓ మహిళకు పూనకం వచ్చి నాగు పాములా నాట్యం చేయడంతో భక్తులు అక్కడికి చేరుకుని ఆసక్తిగా తిలకించారు. మహాశివుని మహిమతోనే ఈ విధమైన అద్భుతాలు జరుగుతున్నాయని భక్తులు భక్తి పారశ్యంలో చర్చించుకుంటున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం

**సూర్య - కథలాపూర్**



కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు అన్నారు. మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్స వం సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రత్యేక అధికారులు, కార్యదర్శి జాతీయ జెండాను ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ ప్రజా పాలన, పారదర్శక పాలనతో సమాజంలో అన్ని వర్గాలకు, సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. సోనియా గాంధీ కృషితోనే ప్రత్యేక తెలంగాణ సిద్దించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీం, వె గ్యరపు శ్రీహారి, వేలిచాల సత్యనారాయణ, వర్దినేని లింగా రావు, జవ్వాజి రవి, పూండ్ర నారాయణ, లవ కుమార్, తీపిరెడ్డి ఆనంత రెడ్డి,గోరేమియ, మొయినోద్దీన్, మల్లేశం తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**సూర్య పెగడపల్లి**



మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా కాంగ్రెస్ నాయకులు 1948, సెప్టెంబరు 17న తెలంగాణలో నిజాం రాచరిక పాలన ముగిసి నిజాం చెర నుంచి తెలంగాణ విముక్తి పొంది భారతదేశంలో విలీనం అవ్వడాని పురస్కరించుకొని సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవం గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్,ఉపాధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తడగొండ రాజు చాట్ల విజయభాస్కర్, సంధి మల్లారెడ్డి, సురకంటి సత్తిరెడ్డి, బండారి శ్రీనివాస్, అనిల్ గౌడ్, కడారి తిరుపతి, మద్దెల సుధీర్, మల్లేశం, చెట్ల కిషన్, పటేల్ సత్యనారాయణ రెడ్డి, ఆకుల విష్ణు, ఇస్లావత్ రవి నాయక్ చెట్ల కిషన్ సుంకర రవి గర్వంద రమేష్ గౌడ్, లింగంపల్లి మహేష్, పెద్ద సత్యం, నీరటి రాజ్ కుమార్, పులుకం జలపతి, కురికాల హనుమాన్, శేఖర్, ఐలేని వంశీధర్ రావు, ఎల్లయ్య, కొండ రామాగౌడ్, దీకొండ తిరుపతి బొడ్డు రమేష్, కుంటాల బాబు, సుంకే దుర్గాప్రసాద్, బొమ్మన వినోద్, తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి ఆధ్వర్యంలో ఘనంగ
## తెలంగాణ విమోచన దినోత్సవం

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రములోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు రేకుల పల్లి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవంను ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగ పార్టీ మండల అధ్యక్షులు రేకులపల్లి రవీందర్ రెడ్డి జాతియ జెండా ఆవిష్కరణచేశారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ బుచ్చిరాములు, చల్ల శ్రీనివాస్ రెడ్డి, బొక్కెన ఆరుణకుమార్, నాంపెల్లి రాజేశం, పీసరి నాగరాజు,శంకర్, అంజి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

### టిపిసిసి సభ్యుడి కుటుంబంను
## పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య - కథలాపూర్**



మండలంలోని పోతారం గ్రామానికి చెందిన టిపిసిసి సభ్యుడు తోట్ల అంజయ్య కుటుంబంను మంగళవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు. ఆయన తండ్రి తోట్ల లింగయ్య మరణించడంతో వారి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కథలాపూర్, భీమారం, మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగరాజు, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఎనుగు రమేశ్ రెడ్డి, వర్దినేని లింగరావ్, న్యావనంది శేఖర్, లోక నర్సారెడ్డి, అనంత రెడ్డి ఉన్నారు.

### నూతన తహసీల్దార్‌ను
## మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల నూతన తహసీల్దార్‌గా గత కొన్ని రోజుల క్రితం బాధ్యతలు స్వికరించిన తహసీల్దార్ రమేష్ ను కొడిమ్యాల మండల బిజెపి పార్టీ అధ్యక్షులు రేకులపల్లి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మార్యదపూర్వకంగా బిజెపి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు రేకులపెల్లి రవీందర్ రెడ్డి, వడ్లకొండ బుచ్చిరాములు, చల్ల శ్రీనివాస్ రెడ్డి, బొక్కెన ఆరుణకుమార్, నాంపెల్లి రాజేశం, పీసరి నాగ రాజు,శంకర్, అంజి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో అరటిపండ్లు పంపిణీ

**సూర్య మల్లాపూర్**



భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో పేషెంట్ లకు అరటిపండ్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధాని మోదీ తన దృఢ సంకల్పంతో అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు దేశ ప్రజల సంక్షేమం మోదీ చేతుల్లోనే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, మండల ఉపాధ్యక్షులు లవంగ శివ, ప్రధానకార్యదర్శి గడ్డం నర్సిరెడ్డి, బిజెపి మహిళా మండల అధ్యక్షులు శాంత, మల్లాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు ముస్కెరి రాజ్ కుమార్, బూత్ అధ్యక్షులు ఇల్లేందుల మనోజ్, మొరపు జలపతి, గంగరాజాం తదితరులు పాల్గొన్నారు.

### అథ్లెటిక్స్ పోటీల్లో
## రాష్ట్రస్థాయికి ఎంపికైన తక్కళ్లపల్లి విద్యార్థిని

**సూర్య - కథలాపూర్**



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తక్కళ్ల పల్లిలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని సింధు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు మంగళవారం జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి ముత్తయ్య రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-16 విభాగంలో 60 మీటర్లు, 600 మీటర్ల పరుగు పందెంలో విభాగాల్లో జిల్లా స్థాయిలో మొదటి బహుమతి గెలుచుకొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని అన్నారు. ఈ నెల 19, 20 తేదీల్లో హైదారాబాద్‌లోని ఓ యూ క్యాంపస్‌లో నిర్వహిస్తున్న పోటీలకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదానోపాద్యాయుడు రవీందర్,ఉపాద్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు సిందును అభినందించారు.

### ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మంగళవారం పండ్ల పంపిణీ కార్యక్రమం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు రంగు గోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, బీర్పూర్ మాజీ జెడ్పిటిసి పాత పద్మా-రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దెల గంగరాజం, మహిళా మంచా పట్టణ అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, పట్టణ ఉపాధ్యక్షులు పవన్ సింగ్, రాజేందర్, కాసెట్టి తిరుపతి, ఇట్యాల రాము, మ్యాకల లక్ష్మీ, భానుప్రియ, మధురిమ, మామిడాల కవిత, సోమలక్ష్మి,లావణ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
బుధవారం 18 సెప్టెంబర్ 2024


## రెండురోజుల్లో డబుల్ రోడ్డు పనులు
## ప్రారంభించకపోతే భాజాప ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఇల్లు ముట్టడి చేస్తాం

**సూర్య జూలపల్లి**

మండల కేంద్రం నుండి పెద్దపల్లి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మాణంలో జాప్యాన్ని నిరసిస్తూ, జూలపల్లి హుస్సేన్ మియా వాగుపైన నూతన బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. పదేళ్లుగా జూలపల్లి మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వెంటనే డబుల్ రోడ్డు పనులు చేపట్టాలని గురువారం మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు అమరగాని ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ గత పదేళ్లుగా పెద్దపల్లికి వెళ్లే రోడ్డు గుంతలమయమై నరకప్రాయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.



పదేళ్లయినా పెద్దపల్లికి డబుల్ రోడ్డు, జూలపల్లిలోని వాగుపైన పాత బ్రిడ్జ్ సమస్యలు పరిష్కారం కావడం లేదని, పెద్దపల్లి ఎమ్మెల్యేగా విజయరమణరావు బాధ్యతలు చేపట్టి పది నెలలు గడుస్తున్నా కూడా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా ఈ రోడ్డు నిర్మాణం పనులకు అతీగతీ లేదని ఎద్దేవా చేశారు. హుస్సేన్ మియా వాగుపై ఉన్న పాత బ్రిడ్జ్ స్థానంలో నూతన బ్రిడ్జ్ నిర్మాణం చేసి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు. రెండురోజుల్లో డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించేలా, వాగుపైన నూతన బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసేలా ఎమ్మెల్యే చర్యలు చేపట్టాలని లేని పక్షంలో రెండు రోజుల అనంతరం మండల కేంద్రంలో దీక్షలు చేపడతామని, పాదయాత్రలు చేపట్టి, ఎమ్మెల్యే ఇల్లు ముట్టడి సైతం చేసి పెద్దఎత్తున ఆందోళనలు ఉద్యమాలు ఉధృతం చేస్తామని ప్రదీప్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు కంకణాల జ్యోతిబసు,తీగల అశోక్, సింగిల్ విండో డైరెక్టర్లు కొమ్ము ఐలయ్య,గుమ్మడి శంకరయ్య, పెద్దల ఐలయ్య,కొల్లూరి స్వామి, మల్లారపు హనుమంతు,తోట చంద్రమౌళి, వెంకటేష్, మేరుగు కనకయ్య,దొడ్ల రాజిరెడ్డి పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని నిమజ్జనంలో అలరించిన శివపార్వతులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



విఘ్నేశ్వరుని నిమజ్జన కార్యక్రమంలో శివపార్వతుల వేషధారణతో కళాకారులు పలువురిని అలరించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారంలో సోమవారం విఘ్నేశ్వర స్వాముల వారి నిమజ్జన కార్యక్రమంలో గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కారోబార్ విట్టల సంపత్ శివుని పాత్రలో, సింగరేణి విశ్రాంత ఉద్యోగి మడ్డి రాజయ్య పార్వతి వేషధారణలో పలువురిని అలరించారు. గ్రామంలో నిమజ్జన కార్యక్రమంలో వాడవాడలో వినాయకుని ఊరేగింపు కార్యక్రమంలో శివపార్వతుల వేషధారణతో కళాకారులు తమ కలను ప్రదర్శిస్తూ వారి ఆటపాటలు పలువురిని ఆకట్టుకుంది.

## ఘనంగా తెలంగాణా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

**సూర్య మంథని**



ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంథని సింగిల్ విండో కార్యాలయంలో సంఘ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ మంగళవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ రజాకార్ల అరాచకాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమం లో అసువులు బాసిన అమరవీరుల త్యాగం మరువ లేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాపు, పెద్దిరాజు ప్రభాకర్, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దేవళ్ల విజయ్ కుమార్, ఏఎంసి మాజీ చైర్మన్ అజీం ఖాన్, నాయకులు మంథని విజయ్ కుమార్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి, గంగారం గ్రామాల్లో విశ్వబ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకల్లో మాజీ ఎంపీపీలు గోపగోని సారయ్య గౌడ్, నూనేటి సంపత్ యాదవ్, మాజీ జెడ్పిటిసి లు వంగల తిరుపతిరెడ్డి, లంక సదయ్య లు పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విశ్వకర్మ పతాకాన్ని ఆవిష్కరించారు. పెగడపల్లి, మల్యాల, గంగారం గ్రామాల్లో విశ్వబ్రాహ్మణ కమిటీ హాల్ నిర్మాణాన్ని కృషి చేయాలని ఇరు గ్రామాల విశ్వబ్రాహ్మణులు కోరారు.అనంతరం అతిథులను విశ్వ బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. విశ్వబ్రాహ్మణ కమిటీ హాల్ నిర్మాణం కోసం పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే కమిటీ హాల్ భవనాలు పూర్తయ్యేలా చూస్తామని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బసవ పత్రి సదానందం, గంగారం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ధరణి మణికంఠ చారి, మల్యాల అధ్యక్షులు జ్ఞానేంద్ర చారి, మాజీ సర్పంచులు ఆరెల్లి సుజాత రమేష్, కొనుకటి మల్లారెడ్డి విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలం కేంద్రంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు. ముత్తారం గ్రామ విశ్వబ్రాహ్మణసంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని విశ్వకర్మ జెండాను ఆవి ష్కరించి విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేశనపల్లి గ్రామంలో ద్విచక్ర వాహనాలకు విశ్వబ్రాహ్మణ జెండాలు కట్టుకొని ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సభ్యులు బసవత్తుల రమేష్ చారి, అలువోజు రవీందర్ చారి, అలువోజు మహేందర్ చారి, అలువోజు సుధాకర్ చారి, రామగిరి సంతోష చారి, కసివోజుల శ్రీనివాస్, కసివోజుల తిరుపతి, కసివోజుల మల్లయ్య, అలువోజు సంపత్, రాజు, వెంకటేష్, శ్రీనివాస్, సాయి కిరణ్, పలువురు విశ్వబ్రాహ్మణ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

**సూర్య- సుల్తానాబాద్**



భారత ప్రధాని నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బిజెపి మండల రూరల్ పార్టీ అధ్యక్షుడు వేల్పుల రాజన్న పటేల్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజన్న పటేల్ మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం అహర్నిశలు దేశ సేవలో నిమగ్నమైన ప్రధాని మోడీని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాడని, ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సౌదరి మహేందర్ యాదవ్, ఎల్లెంకి రాజన్న, మెండె శంకర్, నాగులమల్యాల తిరుపతి, కందుల శ్రీనివాస్, నల్లవెల్లి శంకర్, కొమురయ్య, ఇగురం రామస్వామి, వనజ, మల్కా భాగ్యలక్ష్మి, అబ్బోజు శ్రీనివాస్, అప్పని సురేష్, సాయికిరణ్, రాంకుమార్ పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నిమర్జనం

**సూర్య 8 ఇంక్లైన్ కాలనీ**



ఈరోజు గణపతి నిమర్జనం సందర్భంగా ఎనిమిదవ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వాన మేరకు విచ్చేసిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ఈ ప్రాంత ప్రజలందరూ ఆ గణనాథుని ఆశీస్సులతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని అదే విధంగా ఈ ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా పెద్దలు గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఐటీ మంత్రివర్యులు శ్రీధర్ బాబు సహకారంతో ముందుకు సాగుతున్నానని దేశానికి వెలుగునిచ్చే రామగుండం చీకటిమయం అవుతుంటే రామగుండం ప్రాంతంలోని బి పవర్ ప్లాంట్ సంబంధించి మరో కొత్త ఎనిమిది వందల మెగా ఒట్ల పవర్ ప్లాంట్‌ను తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్ జిల్లా ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి కార్పొరేటర్లు చాగంటి శంకర్ బాదావత్ శంకర్ నాయక్ డివిజన్ అధ్యక్షులు మార్కరాజు తిరుపతిరెడ్డి కిషన్ నాయక్.ఆకుల రాజిరెడ్డి, చక్ర పాణి రాములు, సారయ్య నాయక కమిటీ సభ్యులు దావ రాజిరెడ్డి రాజు, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ జాతీయ పతాకావిష్కరణ**

**సూర్య-పెద్దపల్లి ప్రతినిధి/రూరల్**



పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ పతాకా విష్కరణ నిర్వహించారు. జిల్లా వేడుకలను పెద్దపల్లి సమీకృత కలెక్టరేట్ సమీపంలో గల పరేడ్ గ్రౌండ్స్‌లో అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ళ శారద ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రజా పాలన వేడుకలు పాల్గొన్న కలెక్టర్ కోయ శ్రీ హర్ష జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజా పాలనలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని, ప్రభుత్వం జారీ చేసే మార్గదర్శకాలు ఉత్తర్వులను ఉద్యోగులు పకడ్బందీగా అమలు చేయాలని పేర్కొన్నారు.

**ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు**

ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు పెద్దపల్లి మండల పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయంతో పాటు గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించారు.మండల పరిషత్ కార్యాలయంలో ఆర్డీవో గంగయ్య, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాజ్ కుమార్, పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శులు జాతీయ పతాకావిష్కరణ చేశారు. వేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీవో ఫయాజ్ అలీ, డిప్యూటీ తహశీల్దార్ విజయేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## మంథనిలో వీర తెలంగాణ
## రైతాంగ సాయుధ పోరాటం దినోత్సవం

**సూర్య మంథని రూరల్**



వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట దినోత్సవం సందర్భంగా మంథని తొలి శాసనసభ్యులు గులుకోట శ్రీరాములుకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు బూడిద గణేష్ మాట్లాడుతూ కమ్యూనిస్టుల నాయకత్వంలో ఆనాడు తెలంగాణలో భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం నైజాం సర్కార్ కు వ్యతిరేకంగా విరోచితమైన పోరాటం సాగిందన్నారు.ఈ యొక్క పోరాటంలో మంథని ప్రాంతం నుండి గులుకోట శ్రీరాములు పాల్గొన్నారు. మంథని నియోజకవర్గ చరిత్రలో సోషలిస్ట్ పార్టీ నుండి తొలి ఎమ్మెల్యేగా గెలుపొందారన్నారు.ఆయన వారసత్వంగా మంథనిలో కార్మిక వర్గ పేదల ప్రక్షాన పోరాటం చేయడమే ఆయనకిచ్చే సరియైన నివాళన్నారు.

## ఓదెలలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య ఓదెల**

తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు నిరసనగా కేటీఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఓదెల మండలంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహం స్థాపించే చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ నీచమైన చర్యను నిరసిస్తున్నట్లు మేడ గోని శ్రీకాంత్, పోలోజు రమేష్ తెలిపారు. తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని బిఆర్ఎస్‌తో పాటు తెలంగాణ వాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని వారన్నారు. తెలంగాణలో ఎంతోమంది మేధావుల ఉన్న వారి విగ్రహాలు పెట్టకుండా రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పోలోజు రమేష్ యూత్ అధ్యక్షుడు మేడా గోని శ్రీకాంత్, నరేష్, పలకల నరసింహారెడ్డి చింతం మొగిలి, చింతం వెంకటస్వామి ,బోయ సదానందం, రవి ,బిక్షపతి, గద్దం శ్యామ్, కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా
## మండలంలో మువ్వన్నెల జెండా రెపరెపలు

**సూర్య జూలపల్లి**



తెలంగాణ ప్రజాపాలనా దినోత్సవంగా సెప్టెంబరు 17వ తేదిని ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ జారీ 1948, సెప్టెంబరు 17న రాచరిక పాలన ముగిసి భారత సమాఖ్యలో భాగమై ప్రజాస్వామిక యుగంలోకి ప్రవేశించిన సందర్భాన్ని పురస్కరించుకొని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, సంస్థలలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, జాతీయజెండా ఆవిష్కరణలు చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కొంజర్ల వెంకటయ్య, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జక్కని స్వర్ణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిఓ అనిల్ రెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్రీధర్, ఆయా శాఖల మండల అధికారులు, ఆయా గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# సింగరేణిలో స్వచ్ఛతపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలి

## -జీఎంలు నరేంద్ర, మునిగంటి, ఎల్.వి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో స్వచ్ఛతపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని జిఎంలు నరేంద్ర సుధాకర రావు (ఆర్జీ-3), మునిగంటి శ్రీనివాస్(బెల్లంపల్లి), ఎల్.వి.సూర్యనారాయణ(ఆర్జీ-2) లు అన్నారు. కేంద్ర ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ వారి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో ఈ నెల 16వ తేదీ నుంచి 30వ తేదీ వరకు, అక్టోబర్ 02 వ తేదీ నుంచి అక్టోబర్-31వ తేదీ వరకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 ను సింగరేణి వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన కార్యక్రమాన్ని మంగళవారం ఆర్జీ-3, బెల్లంపల్లి, ఆర్జీ-2 జిఎం కార్యాలయాల నందు జిఎంలు నరేంద్ర సుధాకరరావు(ఆర్జీ-3), మునిగంటి శ్రీనివాస్ (బెల్లంపల్లి), ఎల్.వి.సూర్యనారాయణ(ఆర్జీ-2) లు ముఖ్య అతిథిలుగా హాజరై స్వచ్ఛత ప్రతిజ్ఞ తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ శుభ్రపరచవలసిన కార్యాలయాలు, వాటి సుందరీకరణ, చెత్తను గుర్తించి పడవేయడం, సరియైన పద్దతులలో రికార్డులను భద్రపరచడం, తదితర అంశాల పై కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, స్వచ్ఛత స్పెషల్




క్యాంపెయిన్ కార్యక్రమంలో ఈ నెల 16వ తేదీ నుంచి 30వ తేదీ వరకు అవసరమైన క్లీనింగ్ చేసి భద్ర పరచవలసిన పని స్థలాలను, ఆఫీస్ ఫైల్స్ గుర్తించడం, 02 అక్టోబర్ నుండి 31 అక్టోబర్ తేదీ వరకు గుర్తించబడిన టార్గెట్‌లను పూర్తి చేయడం, క్లీనింగ్ ముందు మరియు తరువాత ఫోటోలను తీయడం వాటి రికార్డ్స్ భద్రపరచాలని వారు సూచించారు. స్వచ్ఛత కార్యక్రమం జరిగినప్పుడే కాకుండా ఎల్లప్పుడు మన పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆర్జీ-3 డివిజన్‌లో జరిగిన కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటు జిఎం గుంజపడుగు రఘుపతి, ఫైనాన్స్ ఎజిఎం పి.శ్రీనివాసులు, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, డిజిఎం ఐఈడీ కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం అధికారులు జనార్ధన రెడ్డి, బి.వి.సత్యనారాయణ, రాజేంద్ర ప్రసాద్, ఐలయ్య, షబ్బిరుద్దీన్ తో పాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

**బెల్లంపల్లి డివిజన్‌లో**

కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి ఎస్.తిరుపతి, ఎస్వోటు జిఎం కె.రాజమల్లు, ఏరియా ఇంజనీర్ భీం రావ్ జాడే, ఏరియా సర్వే అధికారి చంద్రశేఖర్, ఐఈడీ డిజిఎం ఉజ్వల్ కుమార్ బెహరా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, ఎన్విరాన్మెంట్ అధికారి రమేష్ అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు .ఆర్జీ-2 డివిజన్‌లో జరిగిన కార్యక్రమంలో నోడల్ అధికారి & అఫిషియేటింగ్ ఎస్ఓటు జీఎం సంతోష్ కుమార్, డిజిఎం పర్సనల్ & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, సివిల్ డిజిఎం ధనుంజయ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, పర్యావరణ అధికారి సురేష్ బాబు, డివైఎస్ఇ ఐఇ రాజన్న, ఎస్ఇ పర్చేజ్ పండరీనాధన్, డివైపిఎం వేణు గోపాల్, జీఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ మహేందర్, మరియు జీఎం ఆఫీస్ ఉద్యోగులు, పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులే తెలంగాణ సాయుధ పోరాట వారసులు

**- బీజేపీకి అనువంత సంబందం లేదు - మతోన్మాదులకు మాట్లాడే హక్కు లేదు**

**- ప్రభుత్వం జిల్లా కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్థూపాలను ఏర్పాటు చేయాలి**

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నుండి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించాలని, మతోన్మాదం, కార్పొరేట్ సంస్థల కలిసి ప్రజలపై చేసిస్తున్న దాడులను ఎదుర్కోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్కైలాబ్ బాబు మాట్లాడుతూ ఆనాడు దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా సాగిన పోరాటాన్ని బిజెపి ముస్లింలకు, హిందువులకు మధ్య జరిగిన ఘర్షణగా చిత్రీకరించి,చరిత్రకు వక్ర భాష్యాలు చెప్తున్నదని అన్నారు. తెలంగాణలో కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాగిన మహోన్నతమైన పోరాటంలో దొడ్డి కొమురయ్య, షేక్ బందగి, ఠాన్ నాయక్, షోయబుల్లాఖాన్ లాంటి ఎందరో వీరులు అశువులుబాసారని,వీళ్లంతా కుల, మతాలతో సంబంధం లేకుండా భూస్వాముల అణిచివేతకు, దోపిడీకి, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తు చేశారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన వారిలో రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డితో పాటు



మగ్దూం మొహియుద్దీన్ ఉన్న విషయాన్ని మర్చిపోకూడదని అన్నారు. అలాంటప్పుడు హిందూ, ముస్లింల మధ్య పోరాటం ఎలా అవుతుందని ప్రశ్నించారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో సోయబుల్లాఖాన్, షేక్ బందగి, మగ్దూం మోహినుద్దీన్, జవ్వాద్ రజ్వీ, ఆలం ఖుందుమీరి, షౌకత్ ఉస్మాని తదితర ముస్లిం నాయకులు నిజాం పైన పోరాటం చేశారని గుర్తు చేశారు. ప్రజలను పట్టిపీడించింది, వెట్టిచాకిరి చేయించుకున్న వారిలో విసునూరు రాంచంద్రా రెడ్డి, జన్నారం ప్రతాప రెడ్డి లాంటి హిందువులైన జమీందారులు, జాగిర్దారులు, దొరలు, దేశ్‌ముఖ్‌లు, భూస్వాములు, పటేల్, పట్వారిలే మెజారిటీగా ఉన్నారని, వీరి ఆగడాలకు వ్యతిరేకంగానే ప్రజలంతా కుల, మతాలకతీతంగా ఐక్యంగా సాగించిన పోరాటాన్ని మతం పేరుతో ఎలా వక్రీకరిస్తారని ఆయన విమర్శించారు. బిజెపి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మతం రంగు పులుమితే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందినటువంటి బద్దం ఎల్లారెడ్డి, అమృత్ లాల్ శుక్ల , కర్రోలి నరసయ్య,గడ్డం తిరుపతి రెడ్డి,భూపతి రెడ్డి తదితరులు వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం, దున్నేవాడికే భూమి కావాలని పోరు చేసిన అమరవీరులని,వారి త్యాగాలు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలకు తెలిసే విధంగా సిరిసిల్ల ప్రధాన కూడలిలో వారి విగ్రహాలను పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.అమరులను గుర్తు చేసుకోవడం అంటే, మతోన్మాదుల ఆగడాలకు, కార్పొరేట్ సంస్థల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతూ అమరులు చూపిన బాటలో పయనించడమేనని, నేడు మన ముందున్న కర్తవ్యం అదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ముశం రమేష్,జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ,మల్లారపు అరుణ్ కుమార్,జవ్వాజి విమల,సూరం పద్మ, ఎర్రబెల్లి నాగరాజు,ముక్తి కాంతా అశోక్, మల్లారం ప్రశాంత్, గురజాల శ్రీధర్,నక్క దేవదాస్,సిరిమల సత్యం, మిట్టపల్లి రాజమల్లు,రాపల్లి రమేష్,ఉడుత రవి, మంద అనిల్,రామంచ అశోక్,సామనపల్లి రాములు, గీస బిక్షపతి,జగదీష్,కమలాకర్,బత్తులరమేష్ పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పలు కుటుంబాలను పరామర్శ

**సూర్య,ఎండపల్లి**



మండలంలోని ముంజంపల్లి గ్రామంలో అనారోగ్య కారణాలతో మరణించిన పలు కుటుంబాలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. మరణించిన వారి చిత్రపటాలకి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. టిఆర్ఎస్ నాయకులు ఒక కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని ఏ ఆపద ఉన్న తమ సమస్యగా భావించి నీ వెంటే ఉంటానని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మాజీ ఎంపీపీ వ్యాల్ల అనసూర్య రాంరెడ్డి ,మండల అధ్యక్షుడు సింహాచలం జగన్, గాజుల మల్లేశం, గంధం లక్ష్మీనారాయణ, రాజేందర్, కనకయ్య, సంజీవ్ ,టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ నుండి డబ్బులు స్వాహా

**సూర్య - కథలాపూర్**



ఓ వ్యక్తి బ్యాంకు నుండి మంగళవారం డబ్బులు డ్రా చేసుకొని తన ద్విచక్ర వాహనంలో పెట్టుకొని బేకరిలోకి వెళ్ళి వచ్చి చూడగా డబ్బులు లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించాడు.ఈ సందర్భంగా ఎస్సై నవీన్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని తుర్తి గ్రామానికీ చెందిన పుర్రె గంగనర్సయ్య అనే వ్యక్తి బ్యాంకు నుండి రూ: లక్షా 68 వేలను డ్రా చేసుకొని వాహనం కవర్‌లో పెట్టుకొని బేకరిలోకి వెళ్ళి వచ్చి చూడగా డబ్బులు దొంగలు ఎత్తుకెళ్ళినట్లు బాదితుడు ఇచ్చినా పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ప్రజలు బ్యాంకు, బస్టాండ్ ల వద్ద అప్రమత్తంగా ఉండాలని, అనుమానస్పద వ్యక్తులు కనబడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు “స్వచ్ఛత హీ సేవా”

**- ప్రారంభించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**



సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు “స్వచ్ఛత హి సేవా” కార్యక్రమములు జరుగుతాయని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ గౌతమ్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా “స్వచ్ఛతాభాగీరధి”, “స్వచ్ఛత ఏకీ”, “సఫాయి సురక్ష” కార్యక్రమాలలో ప్రజలను భాగస్వామ్యులను చేస్తూ అవగాహన శ్రమదాన కార్యక్రమాలను చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ అన్నారు. ఈ “స్వచ్ఛతా హి సేవ” 2024 కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో అడిషనల్ కలెక్టర్ “అమ్మ పేరు మీద ఒక చెట్టు” చెట్లను నాటి అనంతరం పోస్టర్ ఆవిష్కరణ చేసి స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని ప్రారంభించి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రఘువరన్, డిఆర్డిఓ సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది,ఎస్బిఎం కన్సల్టెంట్‌లు పాల్గొన్నారు.

## జాతీయ జెండా పట్ల నిర్లక్ష్యం

**సూర్య, వీణవంక**



ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం వీణవంక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీధర్ జాతీయ జెండాను ఎగురవేయగా జెండా ఎగరకపోవడంతో రెండు సార్లు జాతీయ జెండాను కిందకు దించి అటెండర్ సరిచేసి ఎగరవేశారు. కాగా జాతీయ జెండాను ఎగురవేయడంలో నిర్లక్ష్యం వహించిన అధికారుల తీరుపై మండల ప్రజలు మండిపడుతున్నారు.

## టీజీ ఎన్పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ టీజీ ఎన్పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ జాతీయ జెండాను ఎగురవేసి మహనీయుల చిత్రపటాలకు పూలమాలవేసి, అనంతరం మాట్లాడుతూ విద్యుత్తు ఉద్యోగులు నిరంతరంగా నాణ్యమైన విద్యుత్తును వినియోగదారులకు అందించాలన్నారు.16 జిల్లాల్లో కరీంనగర్ సర్కిల్ ముందు ఉండడం మీ అందరి కృషి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈలు విజయేందర్ రెడ్డి, రాజం, ఎస్సేఓ, రాజేశం, ఏడీలు లావణ్య, ఏఓలు రాజేంద్రప్రసాద్,అరవింద్, పిఓ చంద్రయ్య,సునీత,సత్యనారాయణ,రాజు,శ్రీనివాస్, అన్ని యూనియన్స్, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ ముందు గుడుంబా అమ్మకదారుని బైండోవర్

**సూర్య శంకరపట్నం**



గుడుంబా అమ్మకం దారున్ని తాసిల్దార్ ముందు బైండోవర్ శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన బోదాసు కొమరయ్యను గుడుంబా అమ్మ కధారున్ని తాసిల్దార్ బత్తుల భాస్కర్ ముందు హుజురాబాద్ ఎక్సైజ్ పోలీసులు హెడ్ కానిస్టేబుల్ ముకుంద రెడ్డి, కానిస్టేబుల్ రాజశేఖర్‌లు హాజరుపరిచారు ఇతను గతంలో గుడుంబా అమ్మకదారుడని ఎమ్మార్వో తెలిపారు. మళ్లీ గుడుంబా అమ్మకం చేస్తే రెండు లక్షల జరిమానా, రెండు నెలల జైలు శిక్ష, ఉంటుందని ఆయన హెచ్చరించారు.

## ప్రజాకవి సత్యంగౌడ్‌కు భారత్ ప్రతిభ రత్న అవార్డు ప్రధానం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రజాకవి, మానవ విలువల పరిరక్షణ పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు నాగుల సత్యం గౌడ్‌కు హైదరాబాద్‌లో మంగళవారం జాతీయ అంతర్జాతీయ భారత్ ప్రతిభ రత్న అవార్డు ప్రధానం చేసి స్వర్ణ కంకణ దారణ గావించారు. జాతీయ, అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జై జవాన్, జై కిసాన్, జై కళాకార్, భారత్ ఆర్ట్స్ అకాడమి, జాతీయ, అంతర్జాతీయ సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు ఖాదరి వెంకట్ రమణ రావు సత్యం గౌడ్‌ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా శాలువా, ఆవార్డు, స్వర్ణ కంకణం అందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ మనపెల్లి సుబ్రహ్మణ్యస్వామి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ కోలేటి దామోదర్ గుప్తా, చకిలం అసోసియన్ మేనేజింగ్ డైరెక్టర్ చెక్లిమ్ సుధాకర్, సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మార్క అనిల్ గౌడ్, కూచిపూడి, యక్షగాన నృత్య గాంధర్వ శిరోమణి అవార్డు గ్రహీత యశ్వారపు చలపతి శాస్త్రి, సోనాలి ఆచార్జి కవులు, రచయితలు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



# బి ఆర్ ఎస్ హయాంలోనే అభివృద్ధి
## - ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

**సూర్య గంభీరావుపేట**



బిఆర్ఎస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, మండల పార్టీ అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్ లు అన్నారు. జాతీయ సమైక్యత దినోత్సవ సందర్భంగా గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టక మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎన్ని కలలో ఇచ్చిన 6 గ్యారంటీలు అమలుకు నోచుకోవడం లేదని, కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఏమైందని ప్రశ్నించారు. పంట రుణమాఫీకి కొర్రీలు పెట్టి కొందరికి రుణమాఫీ చేయడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు. బిఆర్ఎస్ హయాంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ చొరవతో గంభీరావుపేట మండలానికి 50 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశామని, మానేరు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.17 కోట్ల నిధులు మంజూరు చేస్తే, 10 కోట్ల రూపాయలకు కుదించి తొమ్మిది నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పనులు చేపట్టకపోవడం వలన తాత్కాలిక రోడ్డు కొట్టుకపోయి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతుబంధు రైతు భరోసా గృహజ్యోతి, 2 లక్షలు పంట రుణమాఫీ కొందరికి చేసి అందరికీ చేశామని చెప్పుకోవడం సమంజసం కాదన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వెంకట యాదవ్ ప్రధాన కార్యదర్శి గంధ్యాడపు రాజు మాజీ ఏఎంసీ చైర్మన్ హనుమంత రెడ్డి నాయకులు గోగు లింగంమాజీ సర్పంచ్లు ఏడ బోయిన రాజు,రాజిరెడ్డి ,గోగు లింగం యాదవ్ కమ్మరి రాజారామ్ నాగారపు దేవేందర్ శివయ్య కిషన్ రావు పంపరి మహేష్ బండ రమేష్ స్వామి బిక్షపతి శంకర్ లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

**సూర్య రుద్రంగి**



సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహ స్థానంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం రుద్రంగి మండల కేంద్రంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగా రాం, బీఆర్ఎస్ నాయకులతో కలిసి బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్ లు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహ స్థానంలో కేవలం రాజకీయ దురుద్దేశ్యంతో రాజీవ్ గాంధీ విగ్రహాన్నిపెట్టి, తెలంగాణ తల్లిని అవమానపరిచిన రేవంత్ రెడ్డి వైఖరిని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీకి, వేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, నాయకులు గంగం మహేష్, మాడిశెట్టి ఆనందం, నాయిని రాజేశం, చెప్యాల గణేష్, నాగులపెల్లి రవి, అల్లూరి గంగారెడ్డి, కాదాసు లక్ష్మణ్, తలారి నర్సయ్య, కొడగంటి శ్యాం, నరేష్, ఆకుల గంగాధర్, గోళ్లెం నర్సింగ్, బాబా, తర్రె గంగారెడ్డి, పెద్దులు, మోహన్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన మండల ప్రత్యేక అధికారి

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని మండల ప్రత్యేక అధికారి వినోద్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బీమా జయశీల, ఎంపీ ఓ శ్రీధర్, సూపరింటెంట్ రవీందర్, ఏపీవో సబిత, సీనియర్ అసిస్టెంట్ సురేష్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ జి. శ్రీనివాస్, టైపిస్ట్ వంశీకృష్ణారెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మరిమడ్లలో పిచ్చికుక్క దాడి

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల వ్యాప్తంగా వీధి కుక్కల దాడులతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.కుక్కలు గ్రామాల్లోచిన్నారులను, పెద్దలను,పశువులపై దాడులు చేస్తూ తీవ్రంగా గాయపరుస్తున్నాయి. కోనరావుపేట మండలం మర్రిమడ్ల లో తిక్కల జాహ్నవి (5) ఇంటి ముందు ఆడుకుంటుండగా పిచ్చికుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. అలాగే గ్రామంలోని పుల్కం జలంధర్‌పై దాడిచేసి కరిచింది. దీంతో తీవ్రంగా గాయపడిన చిన్నారి జాహ్నవిని కుటుంబ సభ్యులు కోనరావుపేట పీ హెచ్ సీ కి తరలించారు. జాహ్నవికి తీవ్ర గాయాలవడంతో ట్రీట్మెంట్ చేసి టీకాలు వేసిన డాక్టర్ వేణుమాధవ్ మెరుగైన వైద్యం కోసం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. అధికారులకు విన్నవించిన కుక్కల నివారణకు చర్యలు తీసుకోవడం లేదని మండల ప్రజలు వాపోతున్నారు. ఏటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కుక్కల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు

**సూర్య బోయినపల్లి**



దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ బోయిన్పల్లి మండల శాఖ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బోయిన్పల్లి మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు చేసుకోవడం జరిగినది, దేశ ప్రధాని నరేంద్ర మోడీగారు సామాన్య కార్యకర్త స్థాయి నుంచి ఎదిగి మూడుసార్లు ముఖ్యమంత్రిగా మూడుసార్లు ప్రధానమంత్రిగా దేశానికి సేవ చేస్తూ ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి గొప్పపేరు తీసుకొచ్చరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లి పరశురాములు, బిజెపి చొప్పదండి నియోజకవర్గం దళిత మోర్చా మండలధ్యక్షులు సుంకపాక ప్రభు, బిజెపి మండల ఉపాధ్యక్షులు బోగోజి గంగాధర్ చారి, బిజెపి మండల కార్యదర్శి బూరుగుపల్లి శ్రీనివాస్ చారి,సారంపెల్లి రాజు, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి మినుకుల శ్రీనివాస్, రాజూరి కిరణ్, శావణ పెల్లి అనిల్, తుమ్మనపల్లి కిరణ్, మంద రవి, బుత్ అధ్యక్షులు సింగరి వెంకటేష్, ఎడపల్లి చంద్రయ్య, బోయిన్ ప్రసాద్, ఎడపల్లి మహేష్, శావణపల్లి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## సృష్టికి మూలం విశ్వకర్మ భగవానుడు

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండల కేంద్రములో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఉదరి నరసింహ చారీ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ భగవానుని చిత్రపటానికి మండల విశ్వబ్రా హ్మణులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేయటం జరిగినది. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడు సృష్టికి మూలం విశ్వకర్మ భగవానుడు అని అతని నుంచి పంచ బ్రాహ్మలు వచ్చారని వారే విశ్వబ్రాహ్మణులు అని, విశ్వబ్రాహ్మణులు దేవాలయాలు నిర్మాణంలో విగ్రహాలు చెక్కే వారు,ఇనుము,కర్ర పని చేసే వారు,బంగారం పనిచేసే వారు, ఇత్తడి పనిచేసే వారు విశ్వ బ్రాహ్మణులు అని ఈ విధంగా విశ్వబ్రాహ్మణులు యొక్క కృషి మరువరానిది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉదారి నరసింహ చారీ,ప్రధాన కార్యదర్శి పాళోజీ జగదీశ్వర చారీ,కోశాధికారి బొ గోజీ గంగాధర్ చారీ,ఉపాధ్యక్షుడు నరసింగోజు నాగభూషణం,బొగోజు భూమయ్య,మోగులోజు లక్ష్మి రాజం, కనపర్తి హన్మాండ్లు,అక్కప ల్లి శంకరయ్య, రాజేందర్, ప్రసాద్,వుదరి రమేష్,రాజురి కిరణ్, లక్ష్మ న్,కిరణ్,కైతోజు మల్లేశం, ప్రవీణ్, నర్దింగోజు హన్మండ్లు,కనపర్తి సత్తయ్య,రజనీకాంత్,రాజూరి రాములు,బూరుగుపల్లి శ్రీనివాస్,శ్రీనివాస్, పరమేష్, వెంకటాచారీ, రాజశేఖర్,రాజేశం, సదానందం,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## చందుర్తిలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**సూర్య చందుర్తి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అధికారికంగా సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవం ప్రకటించగా దానిలో భాగంగా మంగళవారం రోజున చందుర్తి మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అలాగే అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో అధికారికంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేసి ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్ మండల పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో అరుణ, స్థానిక పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శంకర్, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ కృష్ణాకర్, అలాగే వివిధ శాఖల కార్యాలయాల్లో ఆయా అధికారులు జెండా ఆవిష్కరణ చేసి ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాలలో నాయకులు అధికారులు సిబ్బంది పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో ఎనీమియా నిర్ధారణ పరీక్షల శిబిరం

**సూర్య బోయిన్పల్లి**



బోయినపల్లి మండలంలోని తడగొండ అంగన్వాడి కేంద్రాములో గర్భిణీ స్త్రీలు, బాలింతలకు, 0-5 సంవత్సరాల పిల్లలకు, 10-12 సంవత్సరాల బాలికలు రక్త పరీక్షలు ఏఎన్ఎం వసంత ఆధ్వర్యంలో నిర్వహించారు. పోషన్ అభియాన్ కార్యక్రమంలో హాజరై ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల మాట్లాడుతూ గర్భిణీలు ,బాలింతలు ,పిల్లలు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. గర్భవతులు బాలింతలు మీ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవా లని ప్రతినెలా పోషకాహారాన్ని తీసుకోవాలని రక్తశాతం తక్కువ ఉన్నవారు మందులు పండ్లు డ్రైఫ్రూట్ తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రత్యేక అధికారి రమేష్, సూపర్వైజర్ నిర్మల, సూపర్వైజర్ శశి కుమార్, ఏఎన్ఎం వసంత, ప్రధానోపాధ్యాయురాలు సునీత, కార్యదర్శి సుమలత, అంగన్వాడి టీచర్ రాజమణి,ఆశాలు అనసూర్య, సునీత, గర్భవతులు, బాలింతలు పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజపాలన దినోత్సవం

**సూర్య రుద్రంగి**



మండల వ్యాప్తంగా తెలంగాణ ప్రజ పాలన దినోత్సవ వేడులకు మంగళవారం ఘనంగా నిర్వహించారు. సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో గ్రామశాఖ అధ్యక్షుడు మోహన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీలత, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నటరాజ్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, నాయ కులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, చెలుకల తిరుపతి, ఎర్రం గంగ నర్సయ్య, కొముర శంకర్, గంగం మహేష్, మాడిశెట్టి ఆనందం, దయ్యాల కమలా కర్, కేసీరెడ్డి నర్సరెడ్డి, దాసరి గంగారాజంలతో పాటు నాయకులు, మహిళ సంఘాల సభ్యులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశా కార్య కర్తలు, గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో స్వచ్ఛత హీ సేవ ప్రతిజ్ఞ

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం రామన్నపేట గ్రామంలో ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించరు. కలెక్టర్ ఆదేశాలతో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్నది. ఈ షెడ్యూల్ ప్రకారము గ్రామంలో 17 తేదీ మంగళవారం పరిసరాల పరిశుభ్రత గురించి ప్రతిజ్ఞ చేశారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి ప్రణిత, గ్రామస్థాయి అధికారులు, కార్యదర్శి షబానా, మాజీ సర్పంచ్ మధు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**-ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**-హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ -ముగ్గురికి కారుణ్య నియామక పత్రాల అందజేత**

**-టి ప్రైడ్ ద్వారా లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంగళ వారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తెలంగాణ అమరవీరులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఎస్పీ నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేము లవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. సెప్టెంబర్ 17, 1948లో నేటి తెలంగాణ,నాటి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో ఐక్యమై 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని 77 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ రోజును తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా జరపాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా జరిగిన వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న సువిశాల భారత దేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు, స్వతంత్ర్య భారతావనిలో 60 ఏండ్ల స్వీయ అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నదని చెప్పడానికి చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతోందని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీ లను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే అమలుచేయడం ప్రారంభి ంచిందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పాటైన 48 గంటల్లోనే అమలు ప్రారంభించి చరిత్ర సృష్టించామన్న ఆయన, ఆడబిడ్డలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ముగ్గురికి కారుణ్య నియామక పత్రాల అందజేశారు. పరిశ్రమల శాఖ నుంచి టీ ప్రైడ్ కింద ఎస్టీలు 17 మందికి, ఎస్సీ లు 36 మందికి, , ఇద్దరు దివ్యాంగులకు మంజూరు పత్రాలు ప్రభుత్వ విప్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఆర్డీవో రమేష్, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిరిసిల్ల తహసిల్దార్ మొహినొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.





# అన్ని వర్గాలకు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు మా ప్రభుత్వ ధ్యేయం

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ - ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడిన ప్రభుత్వం ఉందని అన్ని వర్గాలకు స్వేచ్ఛ సామాజిక న్యాయం సమానత్వం కల్పించడం, ప్రజా పాలన, పారదర్శక పాలన అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్ అన్నారు. సెప్టెంబర్ 17 ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని జగిత్యాల కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్యతిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు ప్రభుత్వ విప్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, స్వాతంత్ర్య సమరయోధులకు, అధికార అనధికారులకు ప్రజా పాలనా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విప్ జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. సెప్టెంబర్ 17 తెలంగాణ నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తమై అఖండ భారత్ లో విలీనమైందని అంతటి ప్రాముఖ్యత కలిగిన రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించిందని అడ్లూరి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు, నీటిపారుదల, వ్యవసాయం, పరిశ్రమలు, మౌలిక వసతుల కల్పన, ఉద్యోగ ఉపాధి కల్పన, అభివృద్ధి, సంక్షేమం తో పాటు ఐటీ రంగాల వరకు అన్ని విభాగాలలో విశేష ప్రగతి సాధించిందని లక్ష్మణ్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు పథకాల అమలు విజయవంతంగా అమలు చేశామని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన దేశానికి ఆదర్శం అన్నారు. వేడుకల్లో జగిత్యాల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్లు పి. రాంబాబు, గౌతమ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.





# స్కిల్ యూనివర్సిటీలో విశ్వకర్మలకు కోర్సు

**- కరీంనగర్ లోను స్కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తాం - రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీలో విశ్వబ్రాహ్మ ణులకు కోర్సును ప్రవేశపెడతామని, కరీంనగర్ హెడ్ క్వార్టర్ లోను స్కిల్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖామంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ విశ్వకర్మల శ్రమ లేనిదే విశ్వంలో ఏ పనీ జరగదని అన్నారు. స్కిల్ యూనివర్సిటీలో విశ్వకర్మల నైపుణ్యాన్ని పెంపొందించే కోర్సును ప్రవేశపెడతామని తెలిపారు. కులవృత్తులను ప్రోత్సహించడంలో ప్రభుత్వం ముందుంటుందని తెలిపారు. కుల వృత్తిదారులకు ఆదాయం కల్పించే



మార్గాలను అన్వేషిస్తున్నామని అన్నారు. పరిశ్రమలను ప్రోత్సహించి ఉపాధి కల్పించేందుకు ప్రయత్నిస్తామన్నారు. కరీంనగర్లో విశ్వకర్మలు భవనం నిర్మించుకునేందుకు ప్రభుత్వ స్థలం పరిశీలించాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకాన్ని కూడా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, బీసీ సంక్షేమ అధికారి అనిల్, విశ్వకర్మ సంక్షేమ సంఘాల ప్రతినిధులు,బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కాయితోజు బ్రహ్మాచారి కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు మంచిర్యాల బ్రహ్మం ప్రధాన కార్యదర్శి హయగ్రీవ చారి స్వర్ణకార సంఘం అధ్యక్షులు కార్దల శివప్రసాద్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం కన్వీనర్ శ్రీ రామోజీ రవీంద్ర చారి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్ రాజు మియాపురం రవీంద్ర చారి ఐక్య సంఘం ప్రధాన కార్యదర్శి ఉదారం శ్రీనివాస్ నగర విశ్వబ్రాహ్మణ కరీంనగర్ తిప్పారావు శ్రీనివాస్ పురోహిత సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉపాధ్యక్షులు కొత్తపల్లి బ్రహ్మాచారి రాష్ట్ర ఐక్య సంఘం ఉపాధ్యక్షుడు చేలోది రాజు పాల్గొన్నారు.

# పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో మంగళవారంనాడు ప్రజపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కమీషనరేట్ కేంద్రంలో గల క్వార్టర్స్ గార్డ్ వద్ద పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపిఎస్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.కమీషనరేట్ పోలీస్ కార్యాలయం (సిపిఓ) లో జరిగిన కార్యక్రమంలో అడిషనల్ డిసిపి (పరిపాలన & శాంతిభద్రతలు) ఎ. లక్ష్మినారాయణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపిలు ఎ లక్ష్మి నారాయణ (శాంతి భద్రతలు), ఎసిపి శ్రీనివాస్ రావు , ఎస్బిఐ సృజన్ రెడ్డి, ఆర్ఐ లు , కుమారస్వామి, శ్రీధర్ రెడ్డి లతో పాటుగా వివిధ విభాగాలకు చెందిన సూపరిండెంట్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పిచ్చి కుక్కల స్వైర విహారం

**- ఐదుగురికి గాయాలు**

**- పిచ్చి కుక్కలపై అధికారుల చర్యలేవి**

**సూర్య, వీణవంక**



పిచ్చికుక్కల స్వైర విహారం వీణవంక మండల కేంద్రంలో కలకలం రేపింది. ఈ ఘటనలో ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా ఈ సంఘటన వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలకు ప్రకారం.... వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో వల్బుల సమ్మిరెడ్డి, ఉయ్యాల లక్ష్మి, ముంజాల సత్యం గౌడ్, రాచర్ల శివ మరొక అబ్బాయి, పిచ్చికుక్కలు దాడి చేయగా తీవ్ర గాయాలు అయ్యాయి. గతంలో కూడా ఇదే గ్రామానికి చెందిన వృద్ధురాలిని దాడి చేయగా ఆమె మరణించడం జరిగింది. అయినా కానీ అధికారులు పనితీరులో చలనం లేకుండా పోయింది. ఏ ఏరియా కు వెళ్లిన కుక్కల భయంతో రాత్రిపూట బయటకు రావాలంటే జనం భయపడుతూ.... ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని కుక్కలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# గణనాథుని నామస్మరణతో మారు మ్రోగిన కోరుట్ల

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలో మంగళవారం గణనాథుని నామస్మరణతో కోరుట్ల మారు మ్రోగింది. వినాయక నిమజ్జన కార్యక్రమం మున్సిపల్ ఆధ్వర్యంలో మంగళవారం వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వినాయకులను మండప నిర్వాహకులు వరుస క్రమంలో ఉంచారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ నిర్ణయాలుగా వ్యవహరించి అందంగా అలంకరించిన గణనాథులకు ప్రథమ ,ద్వితీయ తృతీయ, కన్సోలేషన్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ ప్రజలు అష్ట ఐశ్వర్యలతో ,ఆరోగ్యంతో ఉండాలని ఆ వినాయకుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ నక్క శ్రీనివాస్, తాసిల్దార్ ఇట్యాల కిషన్, మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి,ఎంపీడీవో రామకృష్ణ,మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య ,వైస్ చైర్మన్ గడ్డమీది పవన్ తో పాటు పట్టణంలోని ఆయ వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ నిమర్జనం శోభాయాత్రను మెట్పల్లి డిఎస్పి ఆదేశాలతో సీఐ సురేష్ బాబు ,ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పట్టణంలో పోలీసులు భారీ బందోబస్తును నిర్వహించి, వినాయకుల శోభాయాత్రను సీసీ కెమెరాలతో నిఘా ఉంచి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భద్రత ఏర్పాట్లు చేశారు.



# గల్ఫ్ కార్మిక కుటుంబాలకు సర్కార్ బాసట

## - ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**సూర్య, తిమ్మాపూర్**

గల్ఫ్ దేశాల్లో పని చేస్తున్న తెలంగాణ కార్మికులు, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు సాధారణ పరిపాలన విభాగం (ఎన్ఆర్ఐ) ఈనెల 16న ఉత్తర్వులు(జీవోఎంఎస్ నెం.205) జారీ చేసిందని ఆయన తెలిపారు. బహ్రెయిన్, కువైట్, ఇరాక్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి గల్ఫ్ దేశాల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి అనేక మంది కార్మికులు పని చేస్తున్నారని ఆయన తెలిపారు. చాలా ఏళ్లుగా గల్ఫ్ దేశాల్లోనే పని చేస్తున్న కార్మికులు పని ప్రదేశాల్లో జరిగే ప్రమాదాల వల్లనో, అనారోగ్య కారణాల వల్లనో కొందరు మృత్యువాత పడుతున్నారని, అలాంటి బాధిత కుటుంబాల కు ప్రభుత్వపరంగా ఆదుకోవాలనే ఉద్దేశంతో 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించేందుకు నిర్ణయించిందని ఆయన వివరించారు. గల్ఫ్ లో మరణించిన కార్మికుని వారసు నికి లేదా కుటుంబ సభ్యులకు ఈ ఎక్స్‌గ్రేషియా ను చెల్లిస్తారని, 07-12-2023న నుంచి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా పొందేందుకు అర్హుల ని ఆయన పేర్కొన్నారు. గల్ఫ్ కార్మికుల సమ స్యలు, సంక్షేమాన్ని అధ్యయనం చేయడానికి ఒక సలహా కమిటీ నియమిస్తున్నదని, గల్ఫ్ దేశాల్లో మన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వలసలు, సంక్షేమం వంటి పలు అంశాలను ఈ కమిటీ అధ్యయనం చేస్తుందని



ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. అంతేకా కుండా గల్ఫ్ కార్మికుల కుటుంబాలు నుంచి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ప్రస్తుతం హైదరాబాద్ ప్రజాభవన్ లో నిర్వహిస్తున్న ప్రజావాణి కౌంటర్ల వద్ద ప్రత్యేకంగా ప్రవాసీ ప్రజావాణి కార్యాలయం ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తుందని ఆయన తెలిపారు. అంతే కాకుండా ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారని ఆయన వివరించారు. గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రాధాన్యత ప్రాతిపదికన ప్రవేశం కల్పిస్తారని, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు. సాధారణ పరిపాలన, ప్రణాళిక విభాగం, రెసిడెన్షియల్ పాఠశాలల కార్యక్రమాన్ని అమలు చేసే విభాగాలు తదుపరి చర్యలు తీసుకోనున్నట్టు ఎమ్మెల్యే వివరించారు.

## ప్రజా పాలనలో చేరువైన నిజమైన సంక్షేమ ఫలాలు

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య, చొప్పదండి**



తెలంగాణలో ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం చొప్పదండి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రజా ప్రభుత్వంలోనే సుపరిపాలన అందిస్తున్నామని అన్నారు. మ్యానిఫెస్టో లో ఇచ్చిన మాట మేరకు అన్ని హామీలను నెరవేరుస్తామన్నారు.ప్రజా పాలనలో నిజమైన సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నాయన్నారు. అనంతరం మహాలక్ష్మి పథకంలో భాగంగా 500 రూపాయలకే సిలిండర్ ప్రొసీడింగులను లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూమారెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ నాగరాజు, కౌన్సిలర్ పెరుమాళ్ళ గంగయ్య గౌడ్, ముద్దసాని రంగన్న, పురం రాజేశం, గుర్రం రమేష్ మండల కాంగ్రెస్ నేతలతో పాటు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## తాసిల్దార్-ఉప తాసిల్దార్‌ల మధ్య వాగ్వాదం

**సూర్య, శంకరపట్నం**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని తాసిల్దార్-ఉప తాసిల్దార్‌లకు మంగళవారం నాడు వాగ్వాదం జరిగింది ఈ వాగ్వాదానికి కారణాలు పలువురు పలు రకాలుగా మండలంలో చర్చించుకుంటున్నారు తాసిల్దార్ బత్తుల భాస్కర్, ఉప తాసిల్దార్ రమేష్ బాబుల మధ్య గొడవకు కారణం అమ్మాయిలని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు వీరిద్దరి మధ్య గత కొద్దిరోజులుగా రికార్డుల అవకతవకల గురించి, ప్రభుత్వం ఇచ్చే ఇతరత్రా సెలవుల కూడా విధులకు హాజరు కావాలని తాసిల్దార్ - ఉప తాసిల్దార్ తో వ్యాఖ్యానించారు దాంతో మాట మాట పెరిగి వాగ్వాదానికి కారణమైందని పలువురు పేర్కొంటున్నారు ఈ వాగ్వాదం వల్ల చిలికి చిలికి గాలివాన లెవెల్ పెద్ద తుఫాన్‌గా మారే అవకాశాలు ఉన్నాయి ఈ రెవెన్యూ కార్యాలయంలో ఉద్యోగస్తులు రెండుగా చీలిపోయే ప్రమాదం ఉందని పలువురు గుసగుసలాడుతున్నారు. గతంలో తాసిల్దార్ ఒక ఆయన ఏసీబీకి పట్టుబడ్డ సంఘటనలు లేకపోలేదు అనేకమార్లు జిల్లా కలెక్టర్ కూడా ఈ కార్యాలయంపై గట్టి నిఘా వేసిన సంఘటనలు లేకపోలేదు ఏది ఏమైనా ఈ వాగ్వాదం సరేంది కాదని పలువురు వాపోతున్నారు.

## భక్తిశ్రద్ధలతో విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

**సూర్య, హుజురాబాద్**



విశ్వబ్రాహ్మణులు అత్యంత భక్తితో జరుపుకునే విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞమహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు బ్రహ్మశ్రీ కోటగిరి ప్రవీణ్ కుమార్ శర్మ స్వామి వారి పతాకావిష్కరణ చేశారు. శాస్త్రోక్తంగా హోమం నిర్వహించారు. దేవాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు విశ్వకర్మలచే బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద విశ్వకర్మ స్వామి వారి పటంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సృష్టికి మూలమైన విశ్వకర్మ అని అన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు, భక్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి "జ్యోతిష్య రత్న బిరుదు" ప్రదానం

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన గట్టుపల్లి రమేష్ కుమార్ జడ్పీహెచ్ఎస్ కడెం పాఠశాలలో పనిచేస్తూ,సెప్టెంబర్ 05 న నిర్మల్ కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తీసుకున్న సందర్భంగా శ్రీ వెంకటేశ్వర మనుమయ సేవా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు అందరూ కలిసి "జ్యోతిష్య రత్న" బిరుదు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాజోజి మురళి ఉపాధ్యక్షులు సంకోజి అశోక్,ప్రధాన కార్యదర్శి ఏనుగుర్తి శంకర్,క్యాషియర్ గట్టిపల్లి నరేష్ కుమార్,సంఘ సభ్యులు చింతల అజయ్ కుమార్,శ్రీ గద్దె రాజు,శ్రీనివాస్,శేఖర్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసి డైరెక్టర్ శ్రీనివాసా చారిని సన్మానించిన విశ్వ కర్మ సంఘం

**సూర్య, ఎండపల్లి**



నూతనంగా ఎన్నికైన ఏఎంసి పాలక వర్గ కమిటీలో కొత్తపేట గ్రామానికి చెందిన పోలోజు శ్రీనివాసా చారి ఎన్నికవగా మంగళవారం కొత్తపేట గ్రామంలో విశ్వకర్మ సంఘం అధ్వర్యంలో విశ్వ కర్మ జయంతిని పురస్కరించుకొని శ్రీనివాసా చారిని శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల మండల అధ్యక్షుడు సిపల్లి శంకరయ్య మాట్లాడుతూ రానున్న రోజుల్లో విశ్వ కర్మలు ఉన్నత స్థానంలో నిలవాలని, విశ్వకర్మలను ప్రభుత్వం రాజకీయంగా సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఆచారి కొత్తపేట విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు పోలోజు శ్రీనివాసాచారి, చింతల మురళి చారి చొప్ప దండి చంద్రయ్య చారి చిలకలూరి సత్యం చారి చొప్పదండి రవీందర్ చారి సి పెల్లి లక్ష్మీకాంతం చారి చింతల తిరుపతి చారి చింతల వెంకటేష్ చొప్పదండి అరవింద్ చొప్పదండి అభిలాష్ గౌరయ్య చారి మనోహర్ ఆచారి జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ధరూర్‌లో గణేష్ నిమజ్జనం శోభాయాత్ర

**సూర్య, జగిత్యాల అర్బన్**

జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామంలో గణపతుల నిమజ్జనం భక్తుల ఆటపాటలు, వివిధ వేషాధరణలతో కోలాహలంగా జరిగింది. మంగళవారం గణపతుల నిమజ్జనం సందర్భంగా పులిహోర అన్న ప్రసాదం గ్రామంలో నీ ప్రజలకు పంపిణీ చేసి ఎంతో అందంగా అలంకరించిన వాహనంలో ధరూర్ శివ సేన బల గణపతిని ధరూర్ గ్రామ శివసేన బల గణపతి నిర్వాహకులు నిమజ్జనం చేశారు. ధరూర్ గ్రామంలో దాదాపుగా చాలా సంవత్సరాలుగా ఇక్కడ గణపతిని మండపాలలో నెలకొల్పి గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాల వద్ద పెద్ద ఎత్తున్న పూజలు నిర్వహించడం జరుగుతుంది అని ధరూర్ గ్రామ శివసేన గణపతి నిర్వాహకులు గంగాధర్, తిరుపతి, రెడ్డి, శ్రీనివాస్, రమేష్, సంపత్ కుమార్, రాజు, రాకేష్, కార్తీక్, వెంకటేష్, జితేందర్, అనిల్, అరవింద్ తదితరులు తెలిపారు.





## ప్రతి పౌరుడు పట్టణ పరిశుభ్రతకు పాటుపడాలి

**సూర్య, రాయికల్**



ప్రతి పౌరుడు పట్టణ పరిశుభ్రతకు పాటుపడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ వైస్ చైర్మన్ గండ రమాదేవి అన్నారు. సెప్టెంబర్ 17వ తేదీ తెలంగాణ ప్రజా పరిపాలన దినోత్సవ వేడుకలు పురపాలక సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గండ్ర రమాదేవి జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన స్వచ్చతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ప్రతి పౌరుడు పట్టణ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, చెత్తాచెదారం బయట వేయకుండా పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆమె అన్నారు. వారానికి స్వచ్ఛందంగా రెండు గంటలు పరిసరాల పరిశుభ్రత కోసం పని చేయుటకు కృషి చేయాలని కార్యాలయ ఆవరణలో ప్రతిజ్ఞ చేశారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ. జగదీశ్వర్ గౌడ్,కో అప్షన్ సభ్యులు పిప్పోజి మహేందర్ బాబు,మేనేజర్ బి.వెంకటి,కార్యాలయ సిబ్బంది,మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**సూర్య, మేడిపల్లి/భీమారం**



భీమారం మండల కేంద్రంలో, భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామాలలో మంగళవారం రోజు విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మలు ప్రతియేటా పనులరీత్యా ఏ ఇతర గ్రామాలలో ఉన్న విశ్వకర్మ జయంతి రోజున స్వగ్రామానికి చేరుకుంటాం అని తెలిపారు. భక్తి శ్రద్ధలతో విశ్వకర్మను పూజించి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండేలా చూసుకోవాలి అని విశ్వకర్మను పూజించి వేడుకొన్నారు. ఈ కార్యక్రమాలలో భీమారం విశ్వకర్మ ప్రెసిడెంట్ అందె మహేష్,వైస్ ప్రెసిడెంట్ బెజ్జరపు అశోక్, బెజ్జరపు విష్ణు,అందె రాములు,శ్రీహరి,బెజ్జరావు నరేష్,దురిషెట్టి నరేష్, ప్రకాష్, గంగాచారి,చింతల ప్రవీణ్,గ్రామ నాయకులు చెక్కపెల్లి రఘు,సంజీవ్‌లు, మన్నె గూడెం గ్రామంలో ప్రభాకర్,గంగాధర్,మహేందర్,మధు,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ వో సీ అందజేత

**సూర్య, కమాన్‌పూర్**



కమాన్ పూర్ మండలంలోని రొంపకుంట గ్రామానికి చెందిన గుండేటి శ్యామలకు రూ.1.50 లక్షల విలువగల ఎల్. వో. సీ చెక్కును మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయించగా మంగళవారం హైదరాబాద్ క్యాంప్ కార్యాలయంలో సహాయకులు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. గుండేటి శ్యామల స్టమక్ సర్జరీ సమస్యకి సంబంధించి చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చుల ఆర్థిక సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి తెలుపగా సీ. ఎం. ఆర్. ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి రూ, 1,50,000 వేల ఎల్. వో. సీ మంజూరు చేయించినారు. ఎల్. వో. సీ మంజూరు చేయించినందుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## స్వచ్ఛతాహి సేవ ప్రోగ్రాం

**సూర్య, ఇబ్రహీంపట్నం**



స్వచ్ఛతాహి సేవ ప్రోగ్రాంలో భాగంగా ఇబ్రహీంపట్నం గ్రామపంచాయతీ పరిధిలో అమ్మ పేరున మొక్క నాటడం కార్యక్రమం ప్రారంభించడం అయినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాంబార్ చంద్రశేఖర్ ఏ పి ఓ కొమురయ్య ఏపిఎం శంకర్ పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ ఈజీఎస్ సిబ్బంది, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ డి ఎఫ్ సి అకౌంట్ ఓపెనింగ్ మేళా ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ బెల్లంపల్లి ఏరియా గోలేటి సీఈఆర్ క్లబ్ లో కాంట్రాక్టు ఉద్యోగులకు హెచ్ డి ఎఫ్ సి అకౌంట్ ఓపెనింగ్ మేళా ను ఏస్వోటు జీఎం కె.రాజమల్లు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒప్పంద ఉద్యోగుల ప్రయోజనాల కోసం ఇటీవల హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ తో సింగరేణి యాజమాన్యం ఒప్పందం చేసుకుందన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే 30 లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యం, జీరో బ్యాలెన్స్ అకౌంట్ వంటి వివిధ రకాలు ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పర్సనల్ అధికారి ఎం.శ్రీనివాస్, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ప్రతినిధి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాలతో నిస్సిగ్గుగా ప్రజలను మభ్యపెడుతున్న రేవంత్ రెడ్డి

## - తెలంగాణ తల్లి విగ్రహ స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం సిగ్గుచేటు

## - మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్

**సూర్య-గోదావరిఖని**

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన పేరుతో అబద్ధాలను నిస్సిగ్గుగా ప్రజలకు చెపుతూ మభ్య పెడుతున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ధ్వజమెత్తారు. ఈ మేరకు మంగళవారం సాయం త్రం ఇక్కడి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు కోసం తమ ప్రభుత్వ హయాంలో క్యాబినెట్ తీర్మానం చేసిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంతో కానీ తెలంగాణ ప్రజలతో కానీ ఎలాంటి సంబంధం లేని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని సచివాలయం ఎదుట ఎర్పాటు చేయ డం తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బ తీయటమేనని అన్నారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యం తెలంగాణ చరిత్ర సీఎం రేవంత్ రెడ్డి కి తెలియదని, తెలంగాణ సచివాలయాన్ని కేసిఆర్ బ్రహ్మాండంగా నిర్మాణం చేశారని, సచివాలయం



ఎదుట డాక్టర్ అంబేద్కర్ విగ్రహంతోపాటు అమరవీరుల స్తూపం ఏర్పాటు చేయడం జరిగిం దని వివరించారు. సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు కోసం నాటి క్యాబినెట్ తీర్మానం చేసిందని, తీర్మానం చేసిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయ డం సరికాదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్, కేటీఆర్ ను విమర్శించడం, బూతులు తిట్టడం రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని, ముఖ్యమంత్రి తన స్థాయిని మరిచి విధి రౌడీలా, గల్లి లీడర్ లాగా ప్రవర్తిస్తున్నరని విమర్శించారు. ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని, గతంలో సోనియాగాంధీని బలిదేవత అని, రాహుల్ గాంధీని ముద్దపప్పు అని తిట్టిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు వాటిని కవర్ చేసుకోవడానికే రాజీవ్ విగ్రహం పెట్టడం జరుగుతుందని చెప్పుకొచ్చారు. రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు కు తాము వ్యతిరేకం కాదని తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు కోసం ఎంపిక చేసిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం సరైం ది కాదని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ తెలంగాణ తల్లి కొలువు దీరాల్సిన చోట ప్రతిష్ఠించిన రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సకల మర్యాదలతో తొలగించి గాంధీ భవన్‌కు పంపుతాం అని అన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో పారిశుధ్యం పడకేసిందని, ప్రజలు చికెన్ గున్యాలు, విష జ్వరాలు, డెంగీతో బాధపడుతున్నారని, హెల్త్ ఎమర్జెన్సీ విధించే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఇంకా ఈ మీడి యా సమావేశంలో కార్పొరేటర్లు పెంట రాజేష్, పాముకుంట్ల భాస్కర్, బాదె అంజలి, గాధం విజయ, కల్వచర్ల కృష్ణ వేణీ, ఎన్.వి.రమణ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, పి.టి.స్వామి, అచ్చే వేణు, బొడ్డు రవీందర్, చల్లగురుగుల మెగిళి, పిల్లి రమేష్, చెలుకలపల్లి శ్రీనివాస్, నూతి తిరుపతి, ఇంజపురి నవీన్, జక్కుల తిరుపతి, యాసర్ల తిమ్మెతి, రమ్య యాదవ్, ముద్దసాని సంధ్యా రెడ్డి పాల్గొన్నారు.

## ఉపరితల గనులలో పూర్తిస్థాయిలో యంత్రాలను వినియోగించుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఉపరితల గనుల లో పూర్తిస్థాయిలో యంత్రాలను వినియోగించి, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించు కోవాలని ఉపరితల గనుల జనరల్ మేనేజర్ డి.వి.ఎస్. సూర్యనారాయణ రాజు అన్నారు. మంగళవారం ఆయన రామగుండం-3 ఏరియాలోని జి.ఎం కార్యాలయంనందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావుతో పాటు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, ఉపరితల గనులలో యంత్రా ల వినియోగం, వాటికి కావలసిన విడిభాగాలు,పరికరాలు మొదలగు విష యాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఓ.సి.పి -2 ఉపరితల గనిని సందర్శించి యంత్రాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపరితల గనులలో యంత్రాలను పూర్తిసా ్థయిలో వినియోగించి, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి కావల సిన ప్రణాళికలను, చర్యలను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి నలజాల రాధాకృష్ణ, ఏరియా సేఫ్టీ అధికారి జె.రాజశేఖర్, సి.హెచ్.పి, డిజిఎం కాశీ విశ్వేశ్వర రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఉదయ్ భాస్కర్, ఎం.నాగరాజు తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి అంతర్ విభాగాల వార్షిక క్రిడలు ప్రారంభం

**సూర్య-గోదావరిఖని**



ఇక్కడి సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో మంగళవారం రామగుండం ఏరియా-1 వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏరియా అంతర్ విభాగల వార్షిక క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఇట్టి పోటీలను ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ ఆదేశాల మేరకు మొదటగా వాలీబాల్ పోటీలను జిడికె-11 గ్రూప్ ఏజెంట్ చిలక శ్రీనివాస్, స్పోర్ట్స్ చీఫ్ కో-ఆర్డినేటర్, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని, ఆటలు ఆడటం వలన మానసిక ఉల్లాసం కలిగి శారీరక శ్రమను మర్చిపోవడం జరుగుతుందని తెలిపారు. క్రీడల వలన జీవితంలో ఓటమి ఎదురైనప్పటికీ సాధించాలనే తపన ఏర్పడడం జరుగుతుంది అన్నారు. ఇంకాఈ కార్యక్రమంలో ఆర్జీ-1 ఏరియా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ గౌరవ కార్యదర్శి బంగారు సారంగపాణి, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, సిఎంఒఏఐ ప్రతినిధి క్రాంతి కుమార్, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, ఏజిఎం ఐఈడి ఆంజనేయులు, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డి.వై.ఎస్.సి వరప్రసాద్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేష్, కో-ఆర్డినేటర్ సంతోష్ రెడ్డి తదితరులతో పాటు క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య జూలపల్లి**



రాష్ట్ర సచివాలయం ముందు తెలంగా ణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసే స్థానం లో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి అవమానించి నందుకు నిరసనగా మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో బిఆర్ఎస్ నాయకులు తెలంగా ణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసి నిరసన తెలిపారు.బిఆర్ఎస్ నాయ కులు మాట్లాడుతూ తెలంగాణ నాలుగు కోట్ల మంది ప్రజల ఆకాంక్షకు వ్యతిరేకంగా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు ప్రజలు గుణ పాఠం చెప్తారని,రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు తిరిగి ముఖ్యమంత్రి గా కెసిఆర్‌ను ఎన్నుకున్న వెంటనే ప్రజల ఆకాంక్షకు వ్యతిరేకంగా పెట్టిన విగ్రహాన్ని తొలగించి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటామ న్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కూసుకుంట్ల రామ్ గోపాల్ రెడ్డి, సంకెళ్ల లక్ష్మి నర్సయ్య, తొగరు నరేష్,పూరెల్ల సాయి, అమర గాని శ్రీనివాస్, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగ ప్రజా పాలన దినోత్సవం

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని మండల వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద మంగ ళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేదు కలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారిణి పర్లపల్లి జ్యోతి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఈవొ గ్రీష్మ, సింగిల్ విండో చైర్మన్ మెన్నేని రాజనర్సింగా రావు, పీసీసీ కార్యవర్గ సభ్యులు గొగూరి మహిపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చిలివేరి నారాయణ గౌడ్, మాజీ కేడిసిసిబి డైరెక్టర్ మల్లిఖార్జున్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి పర్లపల్లి ప్రసాద్, ఎంపీటీసీలు మల్లారెడ్డి, జగన్ మోహన్ రెడ్డి,అధికారులు, రెట్కతులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టులో ఘనంగా సెప్టెంబర్17 ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**సూర్యమల్యాల**

సెప్టెంబరు 17ను పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలో తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవం పేరుతో ఘనంగా వేడుకలు నిర్వహిం చాలని సూచించిన నేపథ్యంలో కొండగట్టు అంజన్న ఆలయ కార్యాలయం వద్ద మంగళవారం ఆలయ ఈఓ ఎం.రామకృష్ణ రావు జాతీయ జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఏ ఈఓ వైఅంజయ్య ,పర్యవేక్షలు చంద్ర శేఖర్,సునీల్ ,హరిహారానాథ్, సీనియర్ అసిస్టెంట్ లు ఉమా మహేశ్వర్ రావు, చంద్రశేఖర్,సుధాకర్ రెడ్డి,శ్రీనివాస్ ,ధర్మేందర్, స్థానాచార్యులు కపిందర్ ,ప్రధానార్చకులు జితేందర్,రామకృష్ణ, రాజేశ్వర శర్మ వేద పండితులు, చిరంజీవి ఏఎస్సై శ్రీనివాస్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**సూర్య మేడిపల్లి/బీమారం**



ఉమ్మడి మేడిపల్లి మండల కేంద్రంలో సెప్టెంబర్17ను పురస్కరించుకొని మంగళవారం రోజు మేడిపల్లి,బీమారం మండలాలలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేడిపల్లి మండల కేంద్రంలోనీ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వసంత,బీమారం మండల కేంద్రాలలోనీ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవికిరణ్‌లు,ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ పద్మావతి, వ్యవసాయ అధికారి కర్యాలయంలో మహమ్మద్ షాహిద్ ఆలీ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మిట్టపల్లి రామ,స్థానిక పోలీస్ స్టేషన్ లో శ్యామ్ రాజ్,మండలంలోని అన్ని గ్రామాల గ్రామపంచాయతీ కార్యాలయాలలో కార్యదర్శులు,అన్ని గ్రామాల ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

**సూర్య మల్యాల**



మల్యాల సెప్టెంబర్ 17 ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యా లయం వద్ద మంగళవారం ఎంపీ డీవో స్వాతి తహసిల్దార్ కార్యాలయం వద్ద తాహసిల్దార్ మునిందర్ జాతీయ జెండా ఎగరవేశారు అలాగే పలు గ్రామాలలో వివిధ కార్యాలయంలో అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో ప్రజా పాలన దినోత్సవం

**సూర్య జగిత్యాల టౌన్**



తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్స్ అసోసియేషన్స్ కార్యాలయా ల ఆవరణల్లో మంగళవారం ప్రజా పాలన దినోత్సవం వేడుకలు నిర్వహిం చారు. జాతీయ పతాకాన్ని జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆవిష్కరించారు. తెలంగాణ సాయుధ పోరాటాల్లో అమరులైన వీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా అంబుడ్స్ మెన్ అధికారి,రిటైర్డు జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డి,టీ ఉద్యోగుల జేఏసి జిల్లా చైర్మన్ భోగ శశిధర్,టీ ఎన్ ఓ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేందర్ రెడ్డి,సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,నాయకులు దేవేందర్ రావు,ఎం.డి.యాకూబ్,హరిప్రసాద్ యాదవ్,భాస్కర్ రావు, నారా యణ, బాలయ్య, మారుతీ రావు,రాజ్ గోపాల్ చారి,సయ్యద్ యూసుఫ్, ఎం.డి.ఎక్బాల్, కొండాపూర్ యాకూబ్,ఇంద్రయ్య,గంగం జలజ,అరుణ రాజేశం, విఠల్, రవి, పురుషోత్తమ రావు,హన్మాండ్లు, పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

**సూర్య - కథలాపూర్**



మండలంలోని భూషన్ రావు పేట్‌లో తెలంగాణ తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టి ఆర్ పిలుపు మేరకు మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి పాలా భిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదారాబాద్ లోనిడాక్టరు బి ఆర్ అంబేద్కర్ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించాడాన్ని వ్యతిరేకిస్తూ పాలాభిషేకం చేస్తున్నామని చెప్పారు.ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, వైస్ ఎంపీపీ గంద్ర కిరణ్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌లు గుండారపు సౌజన్య-గంగాధర్, వైస్ చైర్మన్ సోమ దేవేందర్రెడ్డి, మాజీ సర్పంచులు జావిడి ప్రతాప్రెడ్డి,గజ్జెల స్వామి, ఎంపీటీసీలు వేముల గంగా రాజం, కొండ ఆంజనేయులు, బి ఆర్ ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు కల్లెడ శంకర్,బద్దం మహేందర్, పురుకుటపు గంగారెడ్డి, పుంద్ర జనార్దన్, ముస్కు శ్రీనివాస్, కొత్త పెల్లి శ్రీను,ఏజిబి మహేందర్, బాల్క సంజీవ్, తెడ్డు ప్రశాంత్, వంగ మహేందర్, జనార్దన్, జావిడి తిరుపతి రెడ్డి,గడ్డం శేఖర్ రెడ్డి,జావిడి జలపతి, రాహుల్,వంగరి రాజు, పురుకుటపు సంతోష్ రెడ్డి ఉన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**సూర్య మల్లాపూర్**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పుర స్కరించుకొని మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్క రించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీర్ సింగ్, ఎంపిడివొ జగదీష్, వైద్యాధికారిణి వాహిని, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వినాయకా....... సెలవిక......

## - జగిత్యాలలో ఉత్సాహంగా గణేష్ నిమజ్జనం
## - కన్నుల పండువ గా గణపతుల శోభాయాత్ర
## - జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో పటిష్ట పోలీసు బందోబస్తు

**సూర్య జగిత్యాల**

జగిత్యాలలో గణపతుల నిమజ్జనం భక్తుల ఆటపాటలు, వివిధ వేషాధరణలతో "జై బోలో గణేష్ మహరాజ్ కి జై" అనే నినాదాలతో ఉత్సాహంగా జరిగింది. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన పిదప ఉత్తర పూజ గావించిన అనంతరం ఆనందోత్సాహాల మధ్య అందంగా అలంకరించిన వాహనాల్లో గణపతులను ఆసీనులు గావింపజేసి నిమజ్జనం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో రెండు రోజులు నిమజ్జనం చేస్తుండగా సోమవారం ,మంగళవారం గణేష్ నిమజ్జనం చేశారు. జగిత్యాల గణనాధులను చింతకుంట చెరువులో నిమజ్జనం చేయగా మున్సిపల్,రెవెన్యూ సిబ్బంది క్రేన్లను ఏర్పాటు చేయడమే కాకుండ భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ నేతృత్వంలో జగిత్యాల డిఎస్పీ రఘు చందర్





పర్యవేక్షణలో జగిత్యాల పట్టణ జగిత్యాల రూరల్, ధర్మపురి, మాల్యాల సిఐ లు వేణుగోపాల్, కృష్ణారెడ్డి, రాం నర్సింహారెడ్డి, నీలం రవి లు , ఆర్ ఐ, ఎస్సైలు ,ఆర్ ఎస్సైలు, జిల్లా గార్డ్ , పోలీసులు టవర్ సర్కిల్, కొత్త బస్టాండ్ చౌరాస్తా, ఆర్డీఓ చౌరస్తా, చింత కుంట చెరువు, థిన్ కని చౌరస్తా, పాత బస్టాండ్, అన్నపూర్ణ చౌరస్తా తదితర ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు చేపట్టగా గణపతుల శోభాయాత్ర కొనసాగగా ప్రశాంతంగా ముగియడంతో ఊపిరి పీల్చుకున్నారు. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్లు, జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి, కౌన్సిలర్లు కలిసి నిమజ్జనం ఏర్పాట్లను పర్యవేక్షించారు. విశ్వహిందూ పరిషత్ నాయకులు టవర్ సర్కిల్ వద్ద శోభాయాత్ర వినాయకులకు కొబ్బరికాయలు కొట్టి నిర్వాహకులకు మెమోంటోలు అందించారు. దేవిశ్రీ గార్డెన్ , బట్టివాడ, పోచమ్మవాడ, కృష్ణా నగర్, బై పాస్ రోడ్డు, విద్యానగర్ మైసమగడ్డ, వాణి నగర్, మోచి బజార్, జమ్మి గద్దే, మార్కండేయ గుడి, టవర్ సర్కిల్, పురానిపేట, భాగ్యనగర్,



గోవిందుపల్లె, బీరయ్యగుడి, కొత్తవాడ తదితర ప్రాంతాల్లోని గణపతులను అందంగా అలంక రించిన వాహనాల్లో వినాయకులను కూర్చోబెట్టి జై గణేశా అంటూ పట్టణంలో శోభాయాత్ర నిర్వహించి చింతకుంటా చెరువులో నిమజ్జనం చేశారు. ఆయా గణపతి మండపాల నిర్వాహకులు నాయి బ్రాహ్మణ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు పెండెం మహేందర్,కాసవేన ప్రవీణ్, కడకుంట్ల జగదీశ్వర్, జలందర్, ,చిట్ల అంజన్న, రాజశేఖర్, చిట్ల అశోక్, రియల్ ఎస్టేట్ జిల్లా యూనియన్ అధ్యక్షులు రంగు శ్రీనివాస్, ఆర్య వైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు వుటూరి నవిన్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, నారాయణ,పెండెం గంగారాం ,బోయినిపల్లి రమేష్, రచమల్లా శ్రీనివాస్ ,మర్రిపెల్లి సాగర్, బండి గంగారాం, పెండెం గంగాధర్, సింగం మహేష్, బింగి గంగాధర్, తునికి రమణ, గాండ్ల మహేష్, శేఖర్, మఠం శివ కుమార్, పాలడుగు మారుతి రెడ్డి, ద స్ట్రీట్ బాయిస్ యూత్ సభ్యులు కిట్టు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

**సూర్య,రాయికల్**



భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మది నం సందర్భంగా రాయికల్ మండలం లోని వివిధ గ్రామాలలో బీజేపీ నాయ కులు కేకు కట్ చేసి, స్వీట్ల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ భారత ప్రధానమంత్రిగా ప్రజలందరికీ సేవ చేస్తూ దేశ ఖ్యాతిని ప్రపంచంలో చాటిచెప్పుతున్నారని నాయకులు అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు ఆకుల మహేష్,తిప్పిరెడ్డి రాజశేఖర్,కిషన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగళారపు లక్ష్మీనారా యణ,భూపతిపూర్ సింగిల్ విండో చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కోల శంకర్,బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి సాయి రాజ్ గౌడ్, మండల ఐటీ సెల్ కన్వీనర్ మోత్కూరి శ్రీనివాస్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు బోయిని నరేందర్, కంటే భూమేష్, నాగరాజు, గంగారెడ్డి, గడ్డం మల్లారెడ్డి, ఆర్మూరు నరేందర్,బంటి, శ్రీనివాస్, నరేష్, రాజేష్, సంజీవ్,శ్రీనివాస్,ప్రసాద్,రవి రాజా, మహేష్,వివిధ గ్రామాల బిజెపి నాయ కులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలో శ్రీ వెంకటేశ్వర విశ్వబ్రాహ్మణ మనుమయ సేవా సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయం తి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారుగా 400 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ విశ్వకర్మ లు లేని సమాజాన్ని ఊహించలేము అని,ప్రతి పనిలో విశ్వకర్మ కృషి ఉన్నదని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాజోజి మురళి,ఉపాధ్యక్షులు సంకోజి శంకర్, ప్రధాన కార్యదర్శి ఏనుగుర్తి శంకర్,క్యాషియర్ గట్టిపెల్లి నరేష్ కుమార్,గట్టుపల్లి రమేష్ కుమార్, బొమ్మ కంటి రాజేశం,ఇమ్మడి విజయ్ కుమార్, సంఘ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రజా పాలన ధ్యేయం

**సూర్య, రాయికల్**



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం, ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని రాయికల్ తహసిల్దార్ ఎంఏ ఖయ్యూం,ఎంపీడీవో బింగి చిరం జీవి అన్నారు. రాయికల్ తహసిల్ కార్యాలయంలో తహసిల్దార్ ఖయ్యూం,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చిరంజీవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలపన చేసి,సిబ్బంది స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ రకాల సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని వాటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సుష్మ, డిప్యూటీ తాసిల్దార్,గిరిధావర్లు,తహసిల్,మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన బిజెపి మండల అధ్యక్షులు

**సూర్య బోయినపల్లి**



తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ బోయిన్పల్లి మండల శాఖ అధ్య క్షులు గుడి రవీందర్ రెడ్డి స్థానిక బస్టాండ్ వద్ద జాతీయ జెండా ఆవి ష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ ఉదారి నరసింహ చారి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లి రాములు, దళిత మోర్చా మండ ల అధ్యక్షులు సుంకపాక ప్రభు,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అమ్మిరి శెట్టి గంగయ్య, మండల ఉపాధ్యక్షులు బోగోజి గంగాధర్ చారి, బిజెపి నాయకులు జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి, సారంపల్లి రాజు,బిజెపి ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి రాజూరి కిరణ్, సావణపల్లి అనిల్, తుమ్మనపల్లి కిరణ్,బోయిని ప్రసాద్, రేగురిసంతోష్,శంకరయ్య,పాల్గొన్నారు.

### తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

**సూర్య ఎండపల్లి**

ఎండ పల్లి మండల కేంద్రంలో, తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ రవికాంత్ జెండా ఆవిష్కరణ చేశారు, ఈ కార్య క్రమంలో నా యబ్ తాసిల్దార్ అనిల్, రెవెన్యూ పరిశీలకులు అన్వేష్, జూనియర్ సహాయకులు,సుమలత,స్వాతి,మహేష్, రికార్డు అసిస్టెంట్ అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**సూర్య గంభీరావుపేట**



ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా గంభీరావుపేట మండల కేంద్రంలో గాంధీ చౌక్ వద్ద తెలంగాణ అమరవీ రులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ నాయకులతో కలిసి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. 60 ఏళ్ల స్వీయ అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగ అవతరించిన తెలంగాణ నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షుడు పాపగారి రాజు గౌడ్ ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ శంకర్ సీనియర్ నాయకులు ఎర్ర నర్సయ్య జంగం రాజు పెద్దవేని మల్లయ్య బంగ్లా రాజు గౌడ్ కొక్కు రాజం ఎండి యాదుళ్ళ రాజశేఖర్ కృష్ణమూర్తి చంద్రం యాదవ్ గుడి కాడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మర్తనపేటలో ఎల్వీ ప్రసాద్ కంటి వైద్య శిబిరం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం మర్తనపేటలో హెల్పింగ్ హాండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఇన్స్టిట్యూట్ వారు నిర్వ హించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. నేత్ర వైద్య నిపుణుడు డాక్టర్ సతీష్ కుమార్ గ్రామంలో 80 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించిమందులను పంపిణీ చేశారు. ఇందులో 25 మందికి ఉచితంగా ఆపరేషన్ నిర్వహిం చనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ యూత్ సభ్యులు బోనాల పునీత్, సతీష్, మాజీ సర్పంచ్ వంశీకృష్ణ, నాయకులు పర్శరా ములు, శ్రీనివాస్, కాసారం శ్రీనివాస్, శేఖర్ గౌడ్, గ్రామస్తులుపాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యములో తెలంగాణ విమోచన దినోత్సవం

**సూర్య ముస్తాబాద్**



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యములో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహి ంచడం జరిగింది. నిజామ్ పాలనలో ప్రజలు పడిన ఇబ్బందులు పోరాటాలు మహిళల మీద జరిగిన దాడుల ఎందరో నిజంకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేసుకున్నారు.

## గౌడ సంఘం ప్రెసిడెంట్‌గా తాళ్లపల్లి శశికాంత్ గౌడ్

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం ధర్మారం గ్రామ గౌడ సంఘం ప్రెసిడెంట్‌గా తాళ్లపల్లి శశికాంత్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం గౌడ సంఘం సభ్యులందరూ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌడ సంఘం ఉపాధ్యక్షుడిగా పొన్నం పరశురాములు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా వెంగలి దేవయ్య గౌడ్, కోశాధికారిగా ఎదురుగట్ల రాజేశం గౌడ్‌లను ఎన్నుకున్నారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి, గౌడ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని, తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సిరిసిల్లలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ రాష్ట్ర సచివా లయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహంను ఆవిష్కరించాల్సిన స్థానంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవి ష్కరించడన్ని వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వ కుంట్ల తారక రామారావు ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల చైర్మన్ కొండూరు రవీందర్ రావు,మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్,జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ ముఖ్య నాయ కులు,కార్యకర్తలు పాల్గొని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను పక్కదారి పట్టించేందుకు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నాడని ఈ భారత దేశంలో ఏ ముఖ్యమంత్రి వాడని భాషను మాట్లాడుతున్నాడని ఆరోపించారు.

# స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ -17 సెప్టెంబర్ నుంచి 02 అక్టోబర్ వరకు స్వచ్ఛత సేవ కార్యక్రమ నిర్వహణ**

**-స్వచ్ఛత హి సేవ కార్యక్రమ ఫ్లెక్సీ నీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమ ఫ్లెక్సీ నీ ఆవిష్కరించారు.స్వచ్ఛత హి సేవ కార్యక్రమం క్రింద చేపట్టాల్సిన కార్యక్రమం షెడ్యూల్ వివరాలను స్వచ్ఛ భారత్ మిషన్ అధికారి జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, 17 సెప్టెంబర్ నుంచి 02 అక్టోబర్ వరకు ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్




ఆదేశించారు.స్వచ్ఛత హి సేవ అంశం పై పాఠశాలలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు, ఆర్ట్ పోటీలు నిర్వహించాలని, పారిశుధ్య నిర్వహణ, ప్రాముఖ్యత పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. గ్రామాలలో శ్రమదానం నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, ఆసుపత్రులు, పంచాయతీ భవనాలు మొదలగు ప్రజాసంచార ప్రదేశాలను శుభ్రం చేయాలని, శుక్రవారం డ్రై డే నిర్వహిస్తూ నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు.గ్రామాలలో త్రాగునీటి సరఫరా నాణ్యతను పరిశీలించాలని, పారిశుధ్యం పై ఇంటింటా ప్రచారం నిర్వహించాలని, రోడ్లపై వేసిన చెత్త తొలగింపు, అవసరమైన కమ్యూనిటీల్లో ఇంకుడు గుంతల నిర్మాణం, తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కార్యక్రమాలు, గ్రామ శివారులో చెత్త పేరుకుపోయిన ప్రదేశాలను శుభ్రం చేయడం, ప్లాస్టిక్ వాడకం పై అవగాహన కార్యక్రమాలు, పారిశుద్ధ్య కార్మికులకు సిబ్బందికి ఆరోగ్య పరీక్షల నిర్వహణ, గాంధీ జయంతి నాడు గ్రామసభలు ఏర్పాటు చేసి స్వచ్ఛభారత్ దినోత్సవం నిర్వహించి పారిశుధ్య సిబ్బందిని సన్మానించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, స్వచ్ఛభారత్ మిషన్ అధికారి సురేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ప్రజా పాలన దినోత్సవాన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో త్రివర్ణ ప్రతాకాన్ని ఎగరవేసి గౌరవ వందనం చేశారు. తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ గర్రెపల్లి శంకర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామ్మోహన్ చారి, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ చదువు రామచంద్రం రెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఏవో నాగార్జున, పోలీస్ స్టేషన్లో ఎస్సై సులువ వెంకటేష్, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ శ్రీనివాస్, స్థానిక గ్రామపంచాయతీలో ఎంపీవో గోవర్ధన్ త్రివర్ణ ప్రతాకాన్ని ఎగరవేసి గౌరవ వందనం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నీలిమ, హెడ్ కానిస్టేబుల్స్ ఆనందం వెంకటయ్య, మమత, సింగిల్ విండో వైస్ చైర్మన్ కమీడీ సంధ్యా వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజనవేన సదయ్య, మాదాసి సతీష్, కానిస్టేబుల్స్ శ్రీశైలం, లక్ష్మిరాజం, అశోక్, మనోజ్, విశ్వనాథ్, ఆయా శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కెప్టెన్ విజయ రఘునందన్ రావు విగ్రహ ఆవిష్కరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో భారత ప్రభుత్వ వీర చక్ర అవార్డు గ్రహీత ఆర్మీ కెప్టెన్ విజయ రఘునందన్ రావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.పురపాలక సంఘం అధ్యక్షులు జిందం కళ చక్రపాణి ముఖ్య అతిథులుగా పాల్గొని విగ్రహావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ చిన్న బోనాల గ్రామంలో బోనాల కూచగిరిరావు కాంతమ్మల దంపతులకు జన్మించిన ఆణిముత్యం కెప్టెన్ విజయ రఘునందన్ రావు చిన్నతనం నుండి దేశం పట్ల ఎంతో ఇష్టంతో దేశసేవ చేయాలని కలలు కనేవాడు అందులో భాగంగానే ఆర్మీలో ఉద్యోగం సాధించి కెప్టెన్ స్థానానికి చేరుకుని 1965 లో జరిగిన ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో దురదృష్టవశాత్తు భరతమాత ఒడిలో నేలకొరిగి స్వర్గస్తులయ్యారని తెలిపారు.ఆయన చిన్నతనం నుండి సేవా భావాన్ని కలిగి ఉండి తన ఊరికి ప్రజలకు సేవలందిస్తూనే ఇంకా చేయాలని తపనతో ఎంతో మందికి ఆదర్శంగా నిలిచేవారు. తాను మరణంతో పోరాడుతున్న సమయంలో కూడ తన ఊరికి 24 గంటల నిరంతర విద్యుత్ అందించాలని ఇది తన చివరి కోరికగా కోరడం జరిగిందని గుర్తు చేశారు. సిరిసిల్ల చిన్న బోనాల బాలికల గురుకుల పాఠశాలకు ఎంతో విలువైన ఎనిమిది ఎకరాల స్థలాన్ని గ్రామపంచాయతీ కార్యాలయానికి నాలుగు గుంటల స్థలాన్ని ఉచితంగా అందించిన కెప్టెన్ విజయ రఘునందన రావు కుటుంబ సభ్యుల దాతృత్వ హృదయానికి చేతులెత్తి నమస్కరిస్తున్నామని తెలిపారు.కెప్టెన్ విజయ రఘునందన్ రావు 59వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో మొదటి నుండి అన్నీ తానై వ్యవహరించిన కౌన్సిలర్ సభ్యులు బోల్గం నాగరాజు గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టలేకే నిజాముపై తిరుగుబాటు

**-రాష్ట్ర ప్రజల కాంక్ష పట్టని కాంగ్రెస్..**

**-బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా విమోచన దినం..**

**సూర్య-పెద్దపల్లి టౌన్**



రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సమైక్యతా ఉత్సవాలు నిర్వహించటం సిగ్గుచేటని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్ విమర్శించారు. తెలంగాణా విమోచన దినోత్సవం సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం జాతీయ పతాకావిష్కరణ చేసిన రాజగోపాల్ అనంతరం మాట్లాడుతూ, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో హైద్రాబాదు పరేడ్ గ్రౌండ్లో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు చేపట్టడం గర్వకారణమన్నారు. నైజాం ముస్లీం నవాబు ఆకృత్యాలను సహించి, భరించి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టలేక నిజాంపై తుపాకి ఎక్కుపెట్టి సాయుధ పోరాటం చేశారని అన్నారు. దేశ స్వాతంత్ర్యనంతరం అప్పటి భారత హెూంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేపట్టిన ఆపరేషన్ పోలోతో నిజాం రాజ్యాన్ని మూడువైపుల నుండి ముట్టడించి, 102గంటల భారత సైనికుల పోరాటం వల్ల 1948 సెప్టెంబర్ 17న నిజాంనవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ తెలంగాణా ప్రాంతాన్ని భారత యూనియన్ లో విలీనం చేయడం జరిగిందని రాజగోపాల్ తెలిపారు.

**ఘనంగా ప్రధాని మోదీ జన్మదినం..**

అనంతరం భారత ప్రధాని నరేంద్ర మోదీ 74వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్ఫూర్తి మానసిక వికాలాంగుల పాఠశాలలో కేక్ కట్ చేసి, స్వీట్లు, బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో సీనియర్ నాయకులు తంగేడ రాజేశ్వర్ రావు, పోల్సాని సంపత్ రావు, వేల్పుల రమేష్, గుడ్ల సతీష్, బొడ్డుపల్లి కుమారస్వామి, బొడ్డుపల్లి సంపత్, బొడ్డుపల్లి అంజి, ముంజ రాజేంద్రప్రసాద్, పిట్ట వినయ్, మోసంపల్లి శ్రీధర్, గాదాసి సతీష్, పెర్క సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత దినోత్సవం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే..

**సూర్య బోయినపల్లి..**

నేడు జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా బోయినిపల్లి మండల కేంద్రంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్ తో కలిసి తెలంగాణ తల్లి విగ్రహనికి పాలాభిషేకం, జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య.అనంతరం అయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి డిల్లీలో కాంగ్రెస్ పెద్దలను ప్రసన్నం చేసుకోవడానికే రాజీవ్ విగ్రహం పెట్టారని మండిపడ్డారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ మండల నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు..

## మంథని మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

**సూర్య మంథని**



ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంథని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమ సురేష్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి , వార్డు కౌన్సిలర్లు గుండా విజయలక్ష్మి - పాపారావు, కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర - శంకర్, కొట్టే పద్మ - రమేష్, చోప్పకట్ల హనుమంత రావు, వి.కే రవి, వేముల లక్ష్మి - సమ్మయ్య మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

**-పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

**సూర్య-పెద్దపల్లి టౌన్**



తెలంగాణ బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశానుసారం తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయు స్థానంలో, మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు నిరసనగా పెద్దపల్లి పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఓదెల మాజీ జెడ్పిటిసి సభ్యులు గంట రాములు, మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, మున్సిపల్ కౌన్సిలర్ పూదరి చంద్రశేఖర్, రేవల్లి స్వామి, పట్టణ అధ్యక్షులు రాజ్ కుమార్, డైరెక్టర్ లు మేకల కుమార్, ఈదునూరి జైపాల్, మెట్టు సమ్మయ్య గౌడ్, పట్టణ టిఆర్ఎస్ నాయకులు సయ్యద్ ముబీన్ ఉద్దీన్ , పెంచాల శ్రీధర్, మాజీ పెద్దపల్లి మండలం వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య, పల్లె మధు, కమటం శ్రీధర్, ముత్యాల లక్ష్మణ్ గౌడ్, ఖాదర్, బొడ్డుపల్లి రామ్మూర్తి , మండల బి.ఆర్.ఎస్ నాయకులు సలేంద్ర రాములు, మాజీ సర్పంచ్ తీగల సదయ్య, తురకల మద్దికుంట మాజీ సర్పంచ్ సంజీవ రెడ్డి, గాండ్ల వెంకన్న, మూలసాల గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్, నిట్టూరు గ్రామ అధ్యక్షుడు తిరుపతి, హన్మంతునిపేట గ్రామ అధ్యక్షుడు కనకయ్య, కారంగుల అజయ్, సల్లు, బత్తుల లింగయ్య, నరేష్ గౌడ్, ఆవుల సంతోష్, పున్నం రాజు లు తదితరులు పాల్గొన్నారు.

## కమీషనరేట్ లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**-జాతీయ జెండాను ఆవిష్కరించిన సీపీ ఎం.శ్రీనివాస్**

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో మంగళవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ మొదట సాయుధ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి, కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ హైదరాబాదు రాష్ట్రం 1948 సెప్టెంబర్ 17వ తారీఖున రాచరిక పాలన ముగిసి భారత సమాఖ్యలో భాగమై ప్రజాస్వామిక యుగంలోకి ప్రవేశించిన సందర్భాన్ని పురస్కరించుకొని వేడుకలు జరుపుకోవడం జరుగుతుందని వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ సురేంద్ర, ఆర్ఐ దామోదర్, ఆర్ఎస్ఐ శ్రావణి, వెంకట్, సీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.

## కమ్యూనిస్టులే తెలంగాణ సాయుధ పోరాటానికి వారసులు

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎర్రవెల్లి నాగరాజు**

**సూర్య కోనరావుపేట**



కమ్యూనిస్టులే తెలంగాణ సాయుధ పోరాటానికి వారసులని మతోన్మాదులకు మాట్లాడే హక్కు లేదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎర్రవెల్లి నాగరాజు అన్నారు. మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులు చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించాలని, మతోన్మాదం, కార్పొరేట్ సంస్థలతో కలిసి ప్రజలపై చేస్తున్న దాడులను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. వీళ్లంతా కులమతాలతో సంబంధం లేకుండా భూస్వాముల అణచివేతకు,దోపిడీకి,నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతో మంది మహానుభావులు అమరులయ్యారని వారందరినీ స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. అమరవీరులు చూపిన బాటలో పయనించి వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, నాయకులు మాసం సురేష్, కుంటెల్లి రాజయ్య, పవన్, రవి, అంజయ్య, ఆనందం ,నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు నిజమైన స్వాతంత్రం వచ్చింది1948 సెప్టెంబర్ 17న

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలన అంతమై భారతదేశం మొత్తం స్వతంత్ర సంబరాలు జరుపుకుంటే, దేశం నడి మధ్యలో ఉన్న హైదరాబాద్ మాత్రం నిజాం పాలనలో ఉందని, హైదరాబాద్ సంస్థానం స్వేచ్ఛ వాయువు పీల్చుకోవడానికి ఏడాదికి పైగా సమయం పట్టిందని, తెలంగాణకు నిజమైన స్వాతంత్రం 1948 సెప్టెంబర్ 17న వచ్చిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను మంగళవారం రోజున బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పార్టీ కార్యాలయం వద్ద సర్దార్ వల్లభాయ్ పటేల్, భరతమాత చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణకు నిజమైన స్వాతంత్ర దినోత్సవమైన సెప్టెంబర్ 17ను అధికారికంగా జరుపుకోలేని దౌర్భాగ్యస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందుకు సిగ్గుతో తలదించుకోవాలన్నారు. విమోచన దినోత్సవ వేడుకలను అధికారికంగా నిర్వహించే దమ్ము రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, ఓవర్గా ఓటు బ్యాంకు, మెప్పుకోసం కాంగ్రెస్ ఆరాటపడుతున్నట్టు స్పష్టంగా



కనబడుతుందన్నారు. గతంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని బిఆర్ఎస్ మోసం చేస్తే, నేడు కాంగ్రెస్ కూడా అదే మోసం చేసి అదే పంథా లో నడుస్తుందన్నారు. ముఖ్యంగా తెలంగాణలో నిజాం, రజాకర్ల ఆగడాలను అరికట్టడానికి, వాళ్ల పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించడానికి భారత సైన్యం యుద్ధమే చేసిందన్నారు. ఆనాడు ఒక్క మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జోక్యం చేసుకొని ఆపరేషన్ పోలో వంటి సైనిక చర్య చేపడితే రజాకర్లు తోక ముడిచారని , నిజాం సంస్థానాన్ని భారత ప్రభుత్వంలో విలీనం చేశారని ఆయన తెలిపారు. తెలంగాణ స్వాతంత్ర చరిత్ర ప్రతి ఒక్కరూగ్రహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ప్రధాని మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని చైతన్యపురి ప్రధాన రహదారి పక్కన చెట్ల మొక్కలను స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి నాటారు . అనంతరం బిజెపి సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్లు , జిల్లా, రాష్ట్ర ముఖ్య నేతలతో గంగాడి కృష్ణ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సభ్యత్వ నమోదుపై దృష్టి సారించాలని, రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లాను మెంబర్షిప్ లో నెంబర్ వన్ స్థానంలో ఉంచడానికి బీజేపీ శ్రేణులంతా తగిన కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ శాసన సభ్యురాలు బోడిగశోభ, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, బంగారు రాజేంద్రప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, ఎర్రబెల్లి సంపత్ రావు, దండు కొమురయ్య, పుప్పాల రఘు , జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర, ఎడమ సత్యనారాయణ రెడ్డి, సుధాకర్ , కార్పొరేటర్లు బండ సుమ రమణారెడ్డి, పెద్దపల్లి జితేందర్ అసెంబ్లీ కన్వీనర్లు దుబ్బాల శ్రీనివాస్ , గౌతమ్ రెడ్డి, ముత్యాల జగన్ రెడ్డి , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్, శశి, గాయత్రి, శ్రీనివాస్, లక్ష్మణ చారి, నరహరి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన

# జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రజా పాలనా దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పాలనాధికారి బి. సత్యప్రసాద్ తన క్యాంప్ ఆఫీస్ తో పాటు జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పి స్పెషల్ ఆఫీసర్ హోదాలో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు పి. రాంబాబు, గౌతమ్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పోలీసు ప్రధాన కార్యాలయంలో ఘనంగా జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, డీఎస్పీ రఘు చందర్, ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్, రామకృష్ణ, వేణు, పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కొడిత్యాల సురేష్

**సూర్య కరీంనగర్ టౌన్**

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పట్టణం 36వ డివిజన్ మంకమ్మ తోట లో బిజెపి నేత, ఆర్యవైశ్య నాయకులు కొడిత్యాల సురేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది . తెలంగాణకు నిజమైన స్వాతంత్ర దినోత్సవం సెప్టెంబర్ 17 అని సురేష్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సిలువేరు ప్రశాంత్, పతంగి శ్యాంసుందర్, గడప నాగరాజు, బలబత్తుల వెంకటేష్ రాజు ,రాజేందర్ ,శ్రీనివాస్, తదిరులు పాల్గొన్నారు.






## ఘనంగా ఎస్సీ , ఎస్టీ సంక్షేమ సంఘం 20 వ వార్షకోత్సవ సభ

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రెవెన్యూ గార్డెన్ లో ఎస్సీ ,ఎస్టీ సంక్షేమ సంఘం 20 వార్షికోత్సవ సభ ఘనంగా నిర్వహించారు. ఎస్సీ ,ఎస్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సత్యరాజ్ వర్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ మేయర్ బి.అర్ .ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం గత 20 సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీల సంక్షేమ లక్ష్యంగా నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. ఎస్సీ ఎస్టీల కోసం అలుపెరగకుండా పోరాడుతున్న ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం 20వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సభ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం సత్యరాజ్ వర్మ మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీల అభివృద్ధి కోసం అలు పెరగకుండా పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు , కాంగ్రెస్ నాయకులు కనకం వంశీ, బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్, ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేం సారం తిరుపతి , బహుజన నాయకులు గాదే స్రవంతి, వాశాల శ్రీనివాస్,జక్కం నరసయ్య,తదగొండ రాజు,వీర్ పాల్ ,తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17..విలీనం కాదు..విజయోత్సవం కాదు..విమోచన కాదు.. విద్రోహ దినమే

**- సిపిఐ ఎంఎల్ నాయకులు కామ్రేడ్ బామండ్ల రవీందర్**

**సూర్య గన్నేరువరం**



సెప్టెంబర్ 17..విలీనం కాదు..విజయోత్సవం కాదు..విమోచన కాదు.. విద్రోహ దినమే సిపిఐ ఎంఎల్ నాయకులు కామ్రేడ్ బామండ్ల రవీందర్ అన్నారు.మరో తెలంగాణ సాయుధ ప్రజా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాం పోయిన ప్రభుత్వాలు ప్రభుత్వాలు ప్రస్తుత ప్రభుత్వాలు పెట్టుబడుదారి వర్గానికి సామ్రాజ్యవాదానికి కొమ్ముకాస్తున్నాయి రకరకాల హామీలు ఇచ్చి ఉచిత పథకాలు పెట్టి అమలు గాని హామీలు ఇచ్చి గద్దెకెక్కడానికి ప్రయత్నం చేసి గద్దె మీద కూర్చొని ప్రజలను ముంచుతున్నారు పెట్టుబడిదారి వర్గం ప్రజల నుండి రైతుల నుండి డబ్బు భూములు గుంజుకొని గ్రామాల్లో ప్రవశించి భూములు కొనుగోలు చేసి రైతులు పేదలు చేతుల్లో భూములు లేకుండా చేస్తున్నారు మరో భూ పోరాటానికి ప్రజలు కూలీలు రైతులు ఏకమై మరో భూ పోరాటం చేయటానికి అన్ని వర్గాల ప్రజలు ఏకం కావాలని పులిపినిస్తున్నాం అని అన్నారు.

## 'ఖని' లో ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

**సూర్య-గోదావరిఖని:**



భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు సోమరపు లావణ్య-అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో మన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు సోమరపు లావణ్య అరుణ్ కుమార్ అధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం లావణ్య మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానిగా ఎన్నిక కావడం దేశ ప్రజల అదృష్టమని, నిరుపేద ప్రజలకు ఎన్నో అభివృద్ధి పథకాలను ప్రవేశ పెడుతూ వారి గుండెల్లో సుస్థిర స్థానాన్ని మోడీ సంపాదించుకున్నారని అన్నారు. అసమానమైన నాయకత్వంలో, దేశం విక్షిత్ భారత్ వైపు అధిక వృద్ధి పథంలో పయనిస్తోందని, దేశ సేవలో మోడీ దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉండాలని ఈ సందర్భంగా లావణ్య-అరుణ్ కుమార్ ఆ భగవంతుని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సుల్వ లక్ష్మీనారాయణ పద్మ , శివరాం, సుధీర్, బూడిద రమేష్, కిషన్ రావు, సునీల్, శివ, సుధీర్, బీఎంఎస్ నాయకులు శ్యామ్, కుమారస్వామి, సతీష్, మేడిరాజు, రాజేంద్ర, రామ్మోహన్, సంపూర్ణ, అపర్ణ, పావని తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**-జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ఉపాధ్యాయులు విద్యార్థులలో అభ్యసన సమార్థ్యలు పెంపొందించాలని పెద్దపల్లి జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు అన్నారు. పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను ఈరోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఈవో విద్యార్థుల సమర్థ్యలను పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ నిబద్ధతతో పని చేయాలన్నారు. పాఠశాల పనివేళలో సెల్ ఫోన్ వాడకూడదని సూచించారు. నిబంధనలు అతిక్రమస్తే చర్యలు తప్పవని అన్నారు. జిల్లా అకాడమిక్ మంటారింగ్ అధికారి పిఎం షేక్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహదినమే

**-న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి కె.రాజన్న**

**సూర్య-గోదావరిఖని:**




సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమేనని, చరిత్రను వక్రీకరించడమే పాలకుల ఎత్తుగడ అని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి కె.రాజన్న అన్నారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని ఐఎఫ్ టీయు కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా నాయకులు ఈ.నరేష్ అధ్యక్షతన నిరసన సభ జరిగింది. ఈ సందర్భంగా కేఆర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ అమరవీరుల ఆగాలను, పోరాటాలను పక్కదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ లబ్ధి కోసం చరిత్ర వక్రీకరిస్తున్నారని, నాడు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో 3000 గ్రామాలు విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని కమ్యూనిస్టుల నాయకత్వంలో ప్రజలకు పంచడం జరిగిందని వివరించారు. ఈ సభలో ఐఎఫ్ టీయు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ, న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు బి.అశోక్, శంకర్, కె.మల్లేష్, మెరుగు చంద్రయ్య ఎం.దుర్గయ్య, ఎం.కొమరయ్య, కె.మొగిలి, పైడిపల్లి రమేష్, ఎస్.తిరుపతి, ఎల్లయ్య, ఎద్ల రవికుమార్, తిప్పని రాంకీ, ధర్మేందర్, డి.రాజేశం, నారాయణ, రాయలింగు, ప్రేమ్ కుమార్, కాంపెల్లి మల్లేశం, జనార్ధన్, సదానందం పాల్గొన్నారు.

## రెండవ సారి టి డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గా సత్తయ్య ఎన్నిక పట్ల హర్షం

**సూర్య కొత్తపల్లి**



టిడబ్ల్యూజేఎఫ్ కరీంనర్ జిల్లా ఉపాధ్య క్షులుగా రెండవ సారి నల్లగొండ సత్తయ్య ఎన్నిక కావడం పట్ల బోయిన్ పల్లి, కరీంనగర్ జర్నలిస్టులు కొందరు నాయక ులు, బంధువులు హర్షం వ్యక్తం చేసారు. గొల్లే రామస్వామి ,రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన సంఘాల అధ్యక్షులు అమిరిశెట్టి భూమిరెడ్డి,జర్నలిస్ట్ గజ్జెల శ్రీను,గౌడ సంఘ నాయకులు దూలం సుధాకర్,నల్లగొండ శ్రీను, అనిల్ కుమార్,తదితరులు హర్షం వ్యక్తం చేసారు.

# కరీంనగర్ బిడ్డలుగా "పైలం పిలగా" సినిమాతో ఈనెల 20న మీ ముందుకు వస్తున్నాం

## - సినిమా డైరెక్టర్, ప్రొడ్యూసర్

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ హీరో నటించిన, కరీంనగర్ డైరెక్టర్ తో , కరీంనగర్ ప్రొడ్యూసర్ చే కరీంనగర్ లోనే షూటింగ్ జరుపుకున్న సినిమా, - పైలం పిలగా తెలుగు రాష్ట్రాల్లో సెప్టెంబర్ 20న ఘనంగా విడుదలవుతోందని సినిమా డైరెక్టర్ ఆనంద్ గుర్రం తెలిపారు. మంగళవారం రోజున కరీంనగర్లోని ప్రెస్ క్లబ్లో జరిగిన మీడియా సమావేశంలో డైరెక్టర్ ఆనంద్ గుర్రం హీరో సాయి తేజ కల్వకోట , నటుడు ప్రణవ్ సోను , గీత రచయిత చంద్రమౌళి, నిర్మాత రామకృష్ణ లు మాట్లాడారు. హ్యాపీ హార్స్ ఫిలిమ్స్ బ్యానర్ పై 'పైలం పిలగా' సినిమాను నిర్మించడం జరిగిందన్నారు. ఈ సినిమాలో ఇప్పటికే రిలీజ్ అయిన మూడు పాటలు ట్రేండింగ్ లో నడుస్తున్నాయన్నారు. ఇటీవల రిలీజ్ అయిన టీజర్ కి, ట్రైలర్ కి మంచి స్పందన వచ్చిందని, చిన్న సినిమా అయినా ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించిందన్నారు. ముఖ్యమైన కథాంశంతో , ఆసక్తికరమైన సన్నివేశాలతో పైలం పిలగా సినిమా హాస్యభరిత వ్యంగ చిత్రంగా ప్రేక్షకుల ముందుకు వస్తుందన్నారు. సినిమాలోసాయి తేజ కల్వకోట, పావని కరణం జంటగా నటించారన్నారు. . చిత్రంలోని పాటలను, ట్రైలర్ లను ప్రముఖ దర్శకులు శేఖర్ కమ్ముల, హరీష్ శంకర్, వెంకటేష్ లు లాంచ్ చేసి, సినిమా యూనిట్ ను అభినందించారని తెలిపారు. సినిమా టీజర్ ట్రైలర్ ను చూసిన హీరోనందమూరి బాలకృష్ణ తెలంగాణ యాసలోని డైలాగ్స్ కి ఫిదా అయ్యి సినిమా యూనిట్ సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారన్నారు. వందకు పైగా యాడ్స్ ఫిలిమ్స్ చేసిన ఆనంద్ గుర్రం దర్శకత్వంలో వస్తున్న చిత్రం "పైలం పిలగా" నందమూరి బాలకృష్ణ, విక్టరీ వెంకటేష్, వంటి టాలీవుడ్, బాలీవుడ్ అగ్రనటులతో సహా వందకి పైగా యాడ్ ఫిలిమ్స్ కి దర్శకత్వం వహించిన ఆనంద్ గుర్రం దర్శకత్వం లో వస్తోన్న మొదటి




చిత్రం 'పైలం పిలగా' విడుదలకు సిద్ధమవుతోంది. హ్యాపీ హార్స్ ఫిలిమ్స్ బ్యానర్ పై రామకృష్ణ బొద్దుల, ఎస్.కే. శ్రీనివాస్ నిర్మించిన ఈ చిత్రం లో డబ్బింగ్ జానకి, చిత్రం శీను, మిర్చి కిరణ్ తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. యశ్వంత్ నాగ్ ఆరు అద్భుతమైన పాటలతో మెలోడియస్ సంగీతాన్ని అందించారు. కెమెరా సందీప్ బద్దుల, ఎడిటింగ్ రవితేజ, శైలేష్ దారేకర్, స్టైలిస్ట్ హారిక పొట్ట, లిరిక్స్ ఆనంద్ గుర్రం, అక్కల చంద్రమౌళి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సంతోష్ ఒడ్నాల పనిచేసిన ఈ చిత్రానికి రవి వాషింగ్టన్, కృష్ణ మసునూరి, విజయ్ గోపు సహా నిర్మాతలుగా వ్యవహరించారు.

# తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

**సూర్య కరీంనగర్ టౌన్**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని, సాయుధ పోరాట లక్ష్యాలు ఇంకా నెరవేరలేదని ఆ స్ఫూర్తితో జిల్లాలో ఉద్యమించాలని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపులో భాగంగా జిల్లా అమరుడు కామ్రేడ్ అనబేరి ప్రభాకర్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం ముకుంద లాల్ మిశ్రా భవన్లో వారోత్సవాల ముగింపు సభ కామ్రేడ్ వర్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మిల్కూరి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన



పోరాటమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అని ఈ పోరాటంలో 4200 మంది ప్రజలు, కమ్యూనిస్టులు ప్రాణాలర్పించారని 3000 గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటు అయ్యాయని, 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ జరిగిందని ఈ పోరాటం కుల మతాలకు అతీతంగా దున్నే వాడికే భూమి కావాలి అనే నినాదంతో ప్రజలందరూ కలిసికట్టుగా నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జమీందారు విధానానికి వ్యతిరేకంగా ప్రజలందరికీ స్వేచ్ఛ సమానత్వం కావాలని పేద ప్రజలకు భూమి కావాలని సాగిన పోరాటమే తెలంగాణ సాయుధ రైతంగ పోరాటమని అన్నారు. నేడు బిజెపి ఈ పోరాటాన్ని వక్రీకరించి విమోచన దినమని ముస్లిం రాజుకు హిందూ ప్రజలకు జరిగిన పోరాటంగా వక్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి. బీమా సాహెబ్ కమిటీ సభ్యులు సుంకరి సంపత్, మక్కాపెల్లి పూజ, కోనేటి నాగమణి,తిప్పారపు సురేష్, పున్నం రవి, రాంమోహన్ రావు, శంకర్ , వినయ్, వామన్ రావు,రాజమల్లు, యాదగిరి, నరేష్, కనకరాజు, రమేష్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

### రజాకర్ల ఆకృత్యాలకు మద్దతిచినట్లేనా

# మోసపూరిత పాలనే ప్రభుత్వ లక్ష్యం

## - బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి లో గ్రామం లొ మంగళవారం నిర్వహించిన .సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతు 17 విమోచన దినోత్సవ కార్యక్రమం జరుపకుండా ప్రజాపాలన పేరుతో వేడుకలు నిర్వహించడం రజాకర్ల ఆకృత్యాల పాలనకు మద్దతిచ్చినట్లేనా అంటూ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా రామాలయం లో మోదీ పేరిట పూజారులచే అర్చన నిర్వహించారు.జన్మదిన వారోత్సవాల్లో భాగంగా రేపు కరీంనగర్ జిల్లా లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు అధ్యక్షులు తెలిపారు. అనంతరం గ్రామం లో మొక్కలు నాటారు.



సభ్యత్వ నమోదు ను వేగవంతం చేయాలని కోరారు. 8800002024 నంబర్ ద్వారా సభ్యత్వ నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతీ బూత్ లో 200 పైగా సభ్యత్వాలను చేయించి బీజేపీ ని బలపర్చాలని అన్నారు. పార్టీ బలోపేతం వల్ల రాజకీయ వ్యవస్థ భాగుపడుతుందని తెలిపారు. అధికారంలోకి వచ్చేముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీ లు కావని అందుకే మోసపూరిత పాలన కు కాంగ్రెస్ నిర్వచనమని అన్నారు.నిజాం పాలనలో ప్రజలెదుర్కొన్న కష్టాలను గమనించినవారే తెలంగాణ విమోచన దినోత్సవం జరిపే సత్తా ఉన్నవాల్లని ప్రజలు గమనిస్తున్నట్లు తెలిపారు.రుణ మాఫీ అంటూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు.రేషన్ కార్డులు రేపు మాపంటూ కాలం వెళ్ళదీస్తున్నారని ఆరోపించారు. ఇలా మోస పూరిత లక్ష్యం తో పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు బుద్ది చెబుతారని పేర్కొన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి,మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,సభ్యత్వ నమోదు సహ ప్రముఖ్ గడ్డం అరుణ్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కానుగంటి మధుకర్ రెడ్డి,వేల్పుల ఓదయ్య,ఎడ్ల భూంరెడ్డి,బూత్ అధ్యక్షులు సుద్దాల సతీష్,బండి స్వామి,గడ్డం లక్ష్మణ్,మారం శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**సూర్య,కమాన్ పూర్**

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురాష్కరించికుని మంగళవారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆయా మండల శాఖ అధికారులు ఆవిష్కరించారు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వాసంతి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో లలిత తో పాటు వివిధ కార్యాలయాల్లో సంబంధిత శాఖ అధికారులు ప్రజాపాలన దినోత్సవ వేడుకలను నిర్వహించారు అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షులు వైనల రాజు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ పాలాభిషేకం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



బిఆర్ఎస్ అధిష్టానం పిలుపు మేరకు హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లి, కందుగుల గ్రామాలలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంఘం ఐలయ్య ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి బదులు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడ%శీ% సరికాదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర నడిబొడ్డున తెలంగాణ తల్లి ఏర్పాటు చేయవలసిన ప్రాంతంలో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం సరికాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కావాలని తెలంగాణ తల్లిని అవమాన పరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద పాపయ్యపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు పోచంపల్లి సదయ్య, యూత్ అధ్యక్షుడు కత్తుల రాజు, మాజీ సర్పంచ్ పోరెడ్డి రజిత, దయాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వైద్యుల శిరీష, ముకుంద రెడ్డి, పోసు శ్రీనివాస్, యూత్ నాయకులు తునికి నరేష్, చందగల్ల రాజు, గిన్నారపు ప్రవీణ్, అభి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బందిని కులం పేరుతో దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**సూర్య, శంకరపట్నం**



తనను కులం పేరుతో దూషిస్తూ మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నాడని శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బంది ఎలకపల్లి సారయ్య పోలీస్ స్టేషన్ ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నారు. తాను కొంతకాలంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నానని కానీ ఎవరు కూడా నన్ను ఇంతవరకు కులం పేరుతో దూషించలేదని ఆయన అన్నారు తనను ఎండిఓ, కార్యదర్శి, ఆంజనేయుల గుడికి కలర్స్ వెయ్యడానికి పంపించినారని ఆయన తెలిపారు వారి ఆదేశాల అనుసారం కలర్స్ వేసి పూజ చేశాను అని ఆయన చెప్పారు ఆంజనేయుని గుడి వద్ద సోమవారం గణేష్ నిమజ్జనం సమయంలో తనను మొకిరాల రమణారావు, ఓరి మాదిగోడా నీ కులం పేరుతో దూషించినరని ఎలుక పెల్లి సారయ్య, ఆవేదన వ్యక్తం చేశారు. విగ్నేశ్వర నిమజ్జనం సమయంలో ప్రసాదం నువ్వు పంచితే ఎవరు తీసుకోరని నువ్వు చెరువు దగ్గరికి వెళ్ళమని కులం పేరుతో దూషిస్తూ చెప్పినారని ఆయన వివరించారు తక్షణమే కులం పేరుతో దూషించిన రమణ రావు పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఎలుక పెల్లి సారయ్యను కులం పేరుతో దూషించిన అగ్రవర్ణ కులస్తులపై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియన్ అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

## - సింగిరెడ్డి తిరుపతిరెడ్డి

**సూర్య, ఇల్లందకుంట**

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సెప్టెంబర్ 17 న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఇల్లందకుంట మండల బిజెపి అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విమోచన దినం సందర్భంగా మంగళవారం ఇల్లందకుంట మండల కేంద్రంలోని గరుడ చౌరస్తా వద్ద బిజెపి శ్రేణులతో కలిసి జాతీయ జెండా ఎగరవేయడం జరిగిందన్నారు. అనంతరం మండల కేంద్రంలోని వృద్ధాశ్రమంలో నరేంద్ర మోడీ జన్మదినోత్సవాలను వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ప్రజా ప్రతినిధులు కంకణాల సురేందర్ రెడ్డి, అంతం ఎల్లారెడ్డి, ఎండి షఫీ ఖాన్, శక్తి కేంద్ర ఇన్చార్జులు గుత్తికొండ రాంబాబు, జంగం సమ్మయ్య, బూతు అధ్యక్షులు కలాల సంజీవరెడ్డి, సాయిరెడ్డి, రమేష్, గురుకుంట్ల రమేష్, కొత్త శ్రీనివాస్, తాళ్ల పాపిరెడ్డి, పల్లెర్ల శ్రీకాంత్, చెట్ల తిరుపతి, కంకణాల భాస్కర్ రెడ్డి, కమ్మగోని అజయ్, సాయికుమార్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# టీ డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నరేందుల ప్రసాద్ నియామకం

**సూర్య కొత్తపల్లి**



టీ డబ్లు జే ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా సీనియర్ న్యాయవాది నరేందుల ప్రసాద్ నియామకం చేస్తూ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ఉత్తర్వులు జారీ చేశారు.తన నియామకం కు కృషి చేసిన రాష్ట్ర, జిల్లా నాయకత్వం కు ధన్యవాదాలు తెలిపారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పని చేస్తానని తెలిపారు.

# యువ కార్మికులు శ్రమ శక్తిని చాటితే సింగరేణికి ఉజ్వల భవిష్యత్

## -తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంలో సీఎండీ ఎన్.బలరాం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణిలో ప్రస్తుతం 50 శాతం కన్నా ఎక్కువ మంది యువత విధులు నిర్వర్తిస్తున్నారని.. ఈ యువ శక్తి సంఘటితంగా తమ శ్రమ శక్తిని చాటితే కంపెనీకి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అలాగే రానున్న ఐదేళ్లలో కంపెనీ 60 వేల టర్నోవర్ ను సాధించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సీఎండీ ఎన్.బలరాం అన్నా రు. సింగరేణి భవన్ లో మంగళవారం జరిగిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సింగరేణి వ్యాపార విస్తరణ దిశగా వేగంగా ముందుకు వెళ్తోందన్నారు. ముఖ్యంగా రానున్న రోజుల్లో రాజస్థాన్ లో సోలార్ పవర్ ప్లాంట్, సింగరేణిలో మూసివేసిన ఉపరితల గనుల్లో పంప్డ్



స్టోరేజ్ ప్లాంట్లు, ఎస్టీపీపిలో మరో 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ , ఒడిశాలో నైనీ బొగ్గు బ్లాక్కు సమీపంలో 1600 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ నిర్మాణ ం, రాష్ట్రంలో 800 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్ తదితర అనేక వినూత్న ప్రాజెక్టులతో సింగరేణి ఉజ్వల భవితకు పునాదులు వేస్తున్నట్లు తెలిపారు. అయితే సంస్థ అభివృద్ధికి, ఈ ప్రాంత యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగ కల్పనలో కార్మికులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకుల తోడ్పాటు అత్యవసర మన్నారు. సమష్టిగా లక్ష్య సాధనకు కృషి చేస్తే దేశంలోనే అగ్రగామి సంస్థగా సింగరేణిని ఉన్నత స్థాయిలో నిలపడం సాధ్యమవుతుందన్నారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఉద్యోగులంతా పనిచేయాలని, ఉత్పాదకతను పెంచడం ద్వారా తక్కువ ధరకు బొగ్గు సరఫరా చేయగలుగుతామని, తద్వారా విద్యుత్ వినియోగదారులపై భారాన్ని తగ్గించగలుగుతామన్నారు. పోటీ మార్కెట్ లో నిలదొక్కుకోవాలంటే నాణ్యత, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీఎం(కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం.సుభాని, జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తపల్లి లో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**సూర్య, కొత్తపల్లి**



కొత్తపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం లో మున్సిపల్ ఛైర్మన్ రుద్ర రాజు జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రుద్ర రాజు మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17 న హైదరాబాద్ సంస్థానము భారత దేశంలో విలీనం కావడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ రుద్ర రాజు ,కమీషనర్ సరస్వతి ,వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి ,కౌన్సిలర్లు నజీజ్, కోఆప్షన్ సభ్యులు మేనేజర్, మరియు మున్సిపల్ ఉద్యోగులు వీ ఆర్ ఎ లు,మెప్మా పీ డీ లు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం

**సూర్య, వీణవంక**



బిజెపి మండల శాఖ అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహరాజు, సమ్మిరెడ్డి, నరేష్, పెద్ది మల్లారెడ్డి, రవీందర్, తిరుపతిరెడ్డి, కుమారస్వామి, వీరస్వామి, బూత్ అధ్యక్షులు సంతోష్, అశోక్, అనిల్, యువ నాయకులు శంకర్, నవీన్, హరీష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వ కర్మ జయంతి వేడుకలు

**సూర్య, ఎండ పల్లి**



విశ్వకర్మ జయంతి సందర్భంగా కొత్తపేటలో బ్రహ్మంగారి గుడిలో ఘనంగా విశ్వకర్మ జయంతి నిర్వహించారు, కుల బాంధవులు,మండల అధ్యక్షులు సిపల్లి శంకరయ్య ఆచారి గణేష్ ఆచారి కొత్తపేట విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షు డు ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వ హించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విరాట్ విశ్వకర్మను ఆదర్శంగా తీసుకుని ప్రతీ ఒక్కరు విరాట్ విశ్వకర్మను ఆదర్శంగా తీసుకుని ప్రతీ ఒక్కరు సన్మా ర్గంలో నడవాలని సూ చించారు. సృష్టికి ముందే విరాట్ విశ్వకర్మ జన్మించారని, సమాజానికి అవసరమైన వివిధ వృత్తులను ఆయన సృష్టించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలోజు శ్రీనివాసాచారి చింతల మురళి చారి చొప్పదండి చంద్రయ్య చారి చిలకలూరి సత్యం చారి చొప్పదండి రవీందర్ చారి సి పెల్లి లక్ష్మీకాంతం చారి చింతల తిరుపతి చారి చింతల వెంకటేష్ చొప్పదండి అరవింద్ చొప్పదండి అభిలాష్ గౌరయ్య చారి మనోహర్ ఆచారి జస్వంత్ తదితరులు పాల్గొన్నారు,

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య, ఇబ్రహీంపట్నం**



గల్ఫ్ కార్మికులకు అండగా నిలిచిన తెలంగాణ ప్రభుత్వంకు గల్ఫ్ కార్మి కుల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలు పుతూ ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లొ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ వెంకటరెడ్డి, సెల్ అధ్యక్షులు దుదిగం గంగాధర్, కిసాన్ సెల్ అధ్యక్షులు క్యాతం తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షుడు మేడికొండ రమేష్, యాదవ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు రాగుల గణేష్, ఉటూరి ప్రదీప్ కుమార్,దామెరా శ్రీను, రాజేశ్వర్,జీసీబి శంకర్, భాధనకుర్తి భూమన్న,మరియు డైరెక్టర్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు...

## బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడకుండా చూడాలి

### -అధికారులకు డైరెక్టర్ వెంకటేశ్వర్లు రెడ్డి దిశా నిర్దేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్ట్ ను డైరెక్టర్ (ప్రాజెక్ట్ %డ% ప్లానింగ్ మరియు పా) జి వెంకటేశ్వర్ రెడ్డి సందర్శించారు. క్వారీ లోనికి దిగి ఓసీపీ-3 ప్రాజెక్ట్ లో ఆఫ్ లోడింగ్ పనులు నిర్వహిస్తున్న ఆర్బీఆర్ పనులను పరిశీలించి, బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలగకుండా ఓవర్ బర్డన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. బొగ్గు ఉత్పత్తి మరియు రవాణాపై సమీక్షించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గనులకు కేటాయించిన రోజువారీ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని, దానికి సంబంధించి అన్ని ప్రణాళికలు వేసుకోవాలని, బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని అలాగే రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకత సాధించడానికి ప్రతి ఒక్క ఉద్యోగి అధికారి కృషి చేయాలని, ఉత్పత్తి అయిన బొగ్గును త్వరగా వినియోగదారులకు అందించడానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్యనారాయణ, ఓసీపీ-3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, సర్వే అధికారి నర్సింగరావు, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**సూర్య, జగిత్యాల**



భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో జగిత్యాలలోని తహసీల్ చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన, తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఘనంగా స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు .నాయకులు మాట్లాడుతూ మోడీ ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని, మీ అద్భుతమైన నాయకత్వంతో దేశప్రజలను ముందుకు తీసుకెళ్లాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, పుప్పాల సత్యనారాయణ,అక్కినపెల్లి కాశీ నాదం, నరేందుల శ్రీనివాస్, వేముల పోచమల్లూ, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, చిట్ల గంగాధర్, అనపురం శ్రీధర్,కొత్తకొండ బాలయ్య, తునికి అంజయ్య, సిరిపురం గంగారాం, ఎడమల వెంకట్ రెడ్డి, గధను భూమయ్, వేముల దేవరజం, కస్తూరి లక్ష్మ రెడ్డి, మడిపెల్లి మల్లేశం, నల్ల నారాయణ రెడ్డి, కట్ల విజయ్, ఎర్ర శ్రీనివాస్, మహేష్ , రామచంద్రం, ప్రసాద్ రావు, సంపత్ రావు యతదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా విమోచన దినోత్సవం

**సూర్య, రాయికల్**



రాయికల్ మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో రామాజీపేట గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి,జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో , మండల ప్రధాన కార్యదర్శులు ఆకుల మహేష్, తిప్పిరెడ్డి రాజశేఖర్,కిషన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ,భూపతిపూర్ సింగిల్ విండో చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి,మండల ఉపాధ్యక్షులు కోల శంకర్,బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి సాయి రాజ్ గౌడ్,మండల ఐటీ సెల్ కన్వీనర్ మోత్కూరి శ్రీనివాస్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు బోయిని నరేందర్,కంటే భూమేష్, నాగరాజు,గంగారెడ్డి,గడ్డం మల్లారెడ్డి, ఆర్మూరు నరేందర్, బంటి, నరేష్, రవిరాజా, సంజీవ్, రాజేష్,శ్రీనివాస్ ,ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామం పరిశుభ్రత అందరి బాధ్యత

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య, తిమ్మాపూర్**



గ్రామాల పరిశుభ్రత బాధ్యత గ్రామస్తులు అందరి పైన ఉందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఈనెల 17 నుండి వచ్చే నెల 2 వరకు జరుగుతున్న స్వచ్ఛ హీ సేవ కార్యక్రమంలో భాగంగా తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవజాతికి ఎంతో హానికరమైన ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని, ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామంలో ఎన్ని మొక్కలు నాటుతున్నారని జిల్లా పంచాయతీ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, డిఆర్డిఓ శ్రీధర్, యూనిసెఫ్ కోఆర్డినేటర్ కిషన్ స్వామి, బాధ్యులు రమేష్, వేణు, గ్రామ కార్యదర్శి తార పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని సబ్ జైలులో బిజెపి నాయకులు మొక్క నాటారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు అమ్మ పేరు మీద ఒక మొక్క నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, సీనియర్ నాయకులు కేసరి శేషయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్, మంచికట్ల సదానందం, సుధాకర్ రావు, కొలిపాక శ్రీనివాస్, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు రావుల వేణు, శక్తి కేంద్ర ఇంచార్జీలు తిప్పబత్తిని రాజు, నరాల రాజ శేఖర్, వైస్ ప్రెసిడెంట్ పోతుల సంజీవ్, దళిత మోర్చా అధ్యక్షులు బొరగాల సారయ్య, బూత్ అధ్యక్షులు దేవేంద్ర, సమ్మయ్య, కొండల్ రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల పరిధిలోని కేశవపట్నం గ్రామ శివారులో మొలంగూర్ వెళ్లే వెంకయ్య గుట్ట వద్ద విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తాటికొండ సదానంద చారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు ఐదు కులాలు కలిసి మెలిసి ఉండాలని అందరూ ఐక్యతతో ఉన్నప్పుడే ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలు హక్కులు సాధించుకోవచ్చని ఆయన అన్నారు. విశ్వకర్మ పుట్టినరోజున పండుగ. సందర్భంగా ప్రతి సంవత్సరం సెప్టెంబరు 17న విశ్వకర్మ పూజను నిర్వహిస్తారు.హిందూ పురాణాల ప్రకారం విశ్వకర్మ స్వయంభూగా,ప్రపంచ సృష్టికర్తగా పరిగణించబడ్డాడని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటీసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు నాంపల్లి తిరుపతి, మధు, ప్రసాద్, కృష్ణ, ఈశ్వరాచార్యులు,రమేష్, దేవరాజ్, సీమశాస్త్రి,అయ్యగారు స్వామి తదితరులు విశ్వకర్మ లు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి బీ. ఆర్. ఎస్ శ్రేణుల పాలాభిషేకం

**కమాన్ పూర్ సూర్య**

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కమాన్ పూర్ మండలంలోని సిద్దిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని శాలపల్లెలో తెలంగాణ తల్లి విగ్రహానికి బీ. ఆర్. ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీ. ఆర్. ఎస్ నాయకులు మాట్లాడారు. 1948 సెప్టెంబర్ 17 న తెలంగాణ రాష్ట్రం భారత దేశంలో విలీనమైందన్నారు. ఈ కార్యక్రమంలో బీ. ఆర్. ఎస్ మహిళ మండల విభాగం అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, బీ. ఆర్. ఎస్ యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్,మాజీ సర్పంచులు తాటికొండ శంకర్, కొండా వెంకటేష్, ఆకుల గట్టయ్య, గుర్రం లక్ష్మీమల్లు, పోలుదాసరి సాయి కుమార్, జాబు సతీష్, బొల్లపెల్లి శంకర్ గౌడ్, కొలిపాక శంకర్,రెడ్డి రాయనర్సు, ఎలాబోయిన రామ్మూర్తి,తోట రాజ్ కుమార్,అకనేపల్లి సుధాకర్, మాటేటి కుమార్, ఎద్దు రాజయ్య,బొద్దుపెల్లి సది లతో పాటు తదితరులు పాల్గొన్నారు.